AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
మంగళవారం 18, మార్చి 2025
సంపుటి : 15
సంచిక : 148
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily




## అమెరికాలో రోడ్డు ప్రమాదం

**ముగ్గురు తెలంగాణ వాసుల మృతి**



అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అమెరికాలోని ఫ్లోరిడాలో సోమ వారం జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది.

వార్త 2లో

## ప్రతిపక్షాలను మాట్లాడ నివ్వడం లేదు

**అక్బరుద్దీన్ ఓవైసీ**



ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

వార్త 2లో

## ఉస్మానియా వర్సిటీకి సురవరం పేరు పెట్టాలి

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పును బీజేపీ సభ్యులు వ్యతిరేకించారు.

వార్త 2లో



## పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

- మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..
- మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు
- రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం
- రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం
- అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్

వివరాలు 2లో..

- బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ
- చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు
- కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ సూచన

# తెలుగు వర్సిటీ ఇక సురవరం ప్రతాపరెడ్డి

తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ అనంతరం బిల్లును సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు.



వివరాలు 2లో..

## యువత ఉపాధికి రాజీవ్ యువ వికాసం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- నిరుద్యోగులకు రుణాలు
- సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్

పేజీ 2లో

## అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత

- అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలు
- అడ్డుకున్న పోలీసులు..

పేజీ 2లో



## ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు



**ఇప్పుడేమో నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం ధర్నాలు**

**ఉద్యోగాలు, ఉపాధి పథకాలతో యువతను ఆదుకుంటున్నాం**

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వడంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చాయని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని ఆయన తెలిపారు.



## మ్యానిఫెస్టోను విస్మరించారు

- కల్యాణమస్తు స్కీం కింద తులం బంగారం ఎక్కడ..?
- ఎమ్మెల్సీ కవిత

వార్త 2లో

## కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :

అసెంబ్లీ ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో అసెంబ్లీలోని ఎల్పీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తీ న్మార్ మల్లన్న మాట్లాడుతూ, బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ వేదికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా బిఆర్ఎస్ నేత లను కోరారు..అలాగే ఈ రోజు అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బీసీ బిల్లుపై చర్చించారు. ఈ బిల్లుపై బిఆర్ఎస్ సభలో బిసిల తరుపుల గళం వినిపించాలని కోరారు. బిసిలకు రిజర్వేషన్ పెంచేందుకు అసెంబ్లీలో బిఆర్ఎస్ నేతలు తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.



## బిసి, ఎస్సీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం

- బిసి రిజర్వేష్ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి
- తానే నాయకత్వం వహిస్తానన్న సిఎం రేవంత్
- ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన విపక్ష బిఆర్ఎస్

పేజీ 2లో



# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## ముగ్గురు తెలంగాణ వాసుల మృతి

**న్యూయార్క్, అక్షిత ప్రతినిధి :**

అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అమెరికాలోని ఫ్లోరిడాలో సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని టేకులపల్లి వాసులుగా తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులు ప్రగతి రెడ్డి ( 35 ) ఆమె కుమారుడు హార్వీన్ ( 6 ), అత్త సునీత ( 56 ) అని సమాచారం. ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి .. చిన్న కుమారుడు స్వల్పంగా గాయపడినట్లు సమాచారం ..ఈ సంఘటనతో టేకులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సమయంలో కారును ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి నడుపుతున్నట్లు బంధువులు తెలిపారు .కారు, ట్రక్కును ఢీకొండడంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది. రోహిత్ రెడ్డి దంపతులు గత 15 సంవత్సరాల నుండి అమెరికాలో నివాసం ఉంటున్నారని బంధువులు తెలిపారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించటంతో వారి కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు

## అక్బరుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

# ఉస్మానియా వర్సిటీకి సురవరం పేరు పెట్టాలి

## ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పును బీజేపీ సభ్యులు వ్యతిరేకించారు. కావాలంటే ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టుకోవాలి అని అధికార కాంగ్రెస్ పక్షానికి సూచించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును ప్రముఖ కవి, ఉద్యమకారుడు సురవరం ప్రతాప్ రెడ్డిగా మారుస్తూ అసెంబ్లీలో మంత్రి దామోదర రాజనర్సింహ బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీకి పేరు మార్చి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకోండి.. కానీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి పేరు మార్చకండి అని సూచించారు. అనంతరం బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు అవివేకమైన చర్య. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన నేత కాదు. దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి. సీఎం చెప్పినట్లు ఏపీలో పొట్టి శ్రీరాములు వర్సిటీ లేదు. పొట్టి శ్రీరాములు పేరుతో దేశంలో ఎక్కడా వర్సిటీ లేదు అని ఎమ్మెల్యే సూర్యనారాయణ పేర్కొన్నారు.

# అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత

## అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన

## బీఆర్ఎస్ కార్యకర్తలు

## అడ్డుకున్న పోలీసులు..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఓయూలో నిరసనలు, ధర్నాలను నిషేధించడాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ దగ్గర బీఆర్ఎస్ కార్యకర్తలు ధర్నాకు దిగారు. ఆ క్రమంలో తమ డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించేందుకు కార్యకర్తలు అసెంబ్లీ వైపు దూసుకెళ్లారు. అయితే, ముందుగా అంచనా వేసిన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో నిరసనలు, ధర్నాలను నిషేధిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవోను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ ముట్టడికి బీఆర్ఎస్, విద్యార్థి సంఘాల కార్యకర్తలు యత్నించారు. ఈ నిర్ణయం పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు అసంతృప్తితో నినాదాలు చేస్తూ అసెంబ్లీలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో పోలీసులు బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అదే సమయంలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. అధికార పార్టీ తీరు ప్రజా వ్యతిరేకమని, ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. శాంతియుతంగా తమ నిరసన తెలుపుతుండగానే పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకున్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఓస్మానియా యూనివర్శిటీలోనూ ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థి సంఘాలు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసనలకు దిగాయి. పోలీసులు అక్కడ కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, నిరసనకారులను అడ్డుకున్నారు.

# మ్యానిఫెస్టోను విస్మరించారు

## కల్యాణమస్తు స్కీం కింద తులం బంగారం ఎక్కడ..?

## ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

పేదింటి ఆడబిడ్డల వివాహానికి కల్యాణమస్తు స్కీం కింద తులం బంగారం ఇస్తామన్న హామీని రేవంత్ రెడ్డి సర్కార్ నిలుపుకోలేకపోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీతతో సమానం అని రేవంత్ రెడ్డి పలుమార్లు చెప్పారు. అది అబద్ధమని శాసనమండలి సాక్షిగా బయటపడింది. కల్యాణమస్తు పథకం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. కల్యాణమస్తు పథకం గురించి మేం అడిగిన ప్రశ్నకు ఆ పథకాన్ని ప్రవేశపెట్టే ఆలోచన లేదని కౌన్సిల్ సాక్షిగా సమాధానం చెప్పారు. ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతూన్నారు అని కవిత ధ్వజమెత్తారు. మహిళల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కవిత మండిపడ్డారు. ఆడపిల్లలకు అండగా కేసీఆర్ నిలబడ్డారు. తల్లిదండ్రులకు అండగా పాప పుట్టినప్పటి నుండి పెళ్లి అయ్యే వరకు కేసీఆర్ వారికి వెన్నుదన్నుగా నిలిచారు. మహిళ వ్యతిరేక ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలుస్తాడు. నిన్న అసెంబ్లీలో కూడా సీఎం రేవంత్ రెడ్డి మహిళల పట్ల దురుసుగా మాట్లాడారు అది చీకటి రోజుగా భావిస్తున్నామని కవిత పేర్కొన్నారు.

# తెలుగు వర్సిటీ ఇక సురవరం ప్రతాపరెడ్డి

## బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ

## చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు

## కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ సూచన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ అనంతరం బిల్లును సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని యూనివర్సిటీలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు వర్సిటీ పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో సీఎం మాట్లాడారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామ న్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ పక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని స్పష్టత ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'తెలంగాణ సమాజానికి సురవరం ఎంతో సేవ చేశారు. గోల్కొండ పత్రికను సురవరం నడిపారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదు. దివంగత మాజీ సీఎం రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉంది. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం సరికాదు. బల్కంపేట్‌లో నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు పెడతాం. ఆయన సుదీర్ఘ అనుభవం గల నేత. గవర్నర్‌గా, సీఎంగా ఎన్నో సేవలందించారు. నేచర్‌క్యూర్ ఆస్పత్రి సమీపంలో రోశయ్య విగ్రహం నెలకొల్పి అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని సీఎం ప్రకటించారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పేరు మార్పు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీగా పేరు మార్చారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాంతంలో ఉన్నవి ఆంధ్రకు, తెలంగాణలో ఉన్నవి తెలంగాణకు కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా పేర్లు మార్చుకోవడం జరుగుతోందని చెప్పారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆంధ్రకు వెళ్లిందని, తెలంగాణ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. దీనికి అర్థం ఎన్టీఆర్ పై గౌరవం లేనట్లు కాదని గుర్తు చేశారు. అదే కోణంలో తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకోవడం సముచితం అని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగు యూనివర్సిటీకి ఆంధ్రాలో అదే పేరు కొనసాగుతోంది. కానీ తెలంగాణలో కొత్త నామకరణం చేయడం జరిగిందని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి సేవలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని, తెలంగాణకు అసలు భాషనే లేదు అన్న సందర్భంలో గోల్కొండ పత్రిక ప్రారంభించి కవులను ఏకథాటిపైకి తెచ్చి నడిపించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సురవరం సేవ మరువలేనిదని అందుకే ఆయన పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టడం సముచితం అని అన్నారు.

# పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

## మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..

## మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు

## రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం

## రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం

## అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లు ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు' అంటూ ఫైర్ అయ్యారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్‌పై దృష్టి పెట్టాలని హితవుపలికారు. పదిహేనేళ్ళగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటికీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏకపక్ష రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణపై ఎంత ఖర్చు అవుతందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యా బలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిసి, ఎస్సీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం

## బిసి రిజర్వేష్ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి

## తానే నాయకత్వం వహిస్తానన్న సిఎం రేవంత్

## ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన విపక్ష బిఆర్ఎస్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి**

రిజర్వేషన్ల సాధనాకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ శాసనభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు–దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు–తెలుగు యూనివర్సిటీ–కి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు– స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

# జర్నలిస్టులపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

## జర్నలిజానికి నిర్వచనం అడిగిన మీరు ముఖ్యమంత్రికి నిర్వచనం చెప్పండి

### రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ( ఎల్.ఎన్ రెడ్డి)



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని,ఆయన స్థాయికి తగవని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ఎల్. ఎన్ రెడ్డి అన్నారు.సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఎల్ఎచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ మరియు ఇతర నేతలతో కలిసి అంబేద్కర్ విగ్రహం దగ్గర మూతికి నల్ల బట్టను ధరించి నిరసన కార్యక్రమము చేపట్టారు.రేవంత్ సర్కార్ జర్నలిజంపై ఎన్నికల ముందు చూపిన కపట ప్రేమ ఎక్కడ పోయిందని అన్నారు. పస్తులుండి,కడుపు మాడ్చుకొని తెలంగాణ కోసం కొట్లాడిన జర్నలిస్టుల వలనే ఈ రోజు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఆ పదవిలో కూర్చున్నారని గుర్తుచేశారు.వ్యక్తిగతంగా విమర్శలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ అసెంబ్లీ సాక్షిగా బట్టలు ఉడదీసి కొడ్తా,రోడ్లపై ఉరికిస్తా అని మాట్లాడడం ఒక ముఖ్యమంత్రికి తగునా అని అడిగారు.చావు నోట్లో తలపెట్టి, తెలంగాణ సాధించిన మహనీయుడిని అనరాని మాటలు అనడం సబబేనా అని దుయ్యబట్టారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో తెలంగాణ వాదుల మీద, సమైక్య వాదులు చేసిన మాటలు మీరు మరిచారా,ఆనాడు ఎందుకు నోరు మెదపలేదని అడిగారు.జుబుక్సాకరమైన బాషను మీరు తెలంగాణకు పరిచయం చేసి మాట్లాడిన రోజు ఎదుటివారి బాధ ,నొప్పి గుర్తుకు రాలేదా అన్నారు. తెలంగాణ జాతిపిత అని పిలిచే కేసీఆర్ పట్ల మీరు అసభ్య పదజాలంతో మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. జర్నలిస్టుల పట్ల,జర్నలిజం పట్ల ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని, జర్నలిస్టులకు అసెంబ్లీ వేదికగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు రామకృష్ణ, సాలార్పూర్ ఎంపీటీసీ ప్రియారమేష్,పాండునాయక్,సిద్దిగారి వెంకటేష్,గురిగళ్ల రామచంద్రయ్య, నాగార్జున,అంజి నాయక్,డాన్ శ్రీను,కుమార్,వాచా తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ల అరెస్ట్



**నిజాంపేట్ అక్షిత న్యూస్:**

నిజాంపేట మండల కేంద్రం నారాయణఖేడ్ నియోజకవర్గం గ్రామాలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి వచ్చే బిల్లులు సకాలంలో చెల్లించాలని పదవి కాలం అయిపోయి ఒక సంవత్సరం అయినా చేసిన అభివృద్ధి పనులు బిల్లులు ప్రభుత్వం చెల్లించడం లేదని బిల్లును వెంటనే చెల్లించాలని రాష్ట్ర కార్యవర్గ పిలుపుమేరకు నారాయణఖేడ్ నుండి సర్పంచులు బయలుదేరగా నారాయణఖేడ్ పోలీసులు సర్పంచ్లను ఎక్కడికి అక్కడ వారి గ్రామాలకు ఇంటికి వెళ్లి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టినారు. అక్రమ అరెస్టులను ఖండించిన సర్పంచ్ల సంఘం. అరెస్ట్ చేసిన వారిలో తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర చారి నిజాంపేట్, తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్ రుద్రారం, తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి నెమలిమెట్, తాజా మాజీ సర్పంచ్ పారిశెట్టి సంగప్ప చాప్ట - కే,తాజా మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి జుజాల్పూర్ లు ఉన్నారు.

# క్రైమ్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన జనార్దన్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డీసీపీగా జనార్ధన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. 1989 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన జనార్ధన్ వరంగల్, ఖమ్మం, సీఐడీ విభాగాల్లో వివిధ హోదాల్లో పని చేశారు. తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్‌లో అదనపు ఎస్పీగా పని చేస్తున్న జనార్దన్‌కు డీసీపీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీగా నియామకమయ్యారు.

**సీపీ ని మర్యాదపూర్వకంగా కలసిన నూతన క్రైమ్స్ డీసీపీ**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన క్రైమ్ డిసిపీగా బాధ్యతలు చేపట్టిన బి జనార్ధన్ సోమవారం నాడు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రజావాణి లో స్వీకరించిన దరకాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.సోమవారం వరంగల్ జిల్లా ప్రజా వాణిలో రెవెన్యూ శాఖ కు సంబంధించి 20, పోలీసు శాఖ 11, వైద్య ఆరోగ్య శాఖ 7, పౌర సరఫరాల శాఖ 7, కలెక్టరేట్ 6, జిడబ్ల్యూఎంసి -6, విద్య శాఖ - 4ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సీఎం ప్రజావాణిలో స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందుల ఏర్పాటు తదితర అంశాలపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలన...!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని సోమవారం ధర్మకంచ లోని గల ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందు బాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా జంగిటి విద్యనాథ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కొద్దిరోజుల క్రితం నీటి సంపులో పడి మరణించిన... నిరుపేద కుటుంబానికి చెందిన బాల చారి కుటుంబానికి 5,000/- రూపాయలు అందించారు. కొద్దిరోజుల క్రితం మరణించిన కర్రె వజ్రమ్మ కుటుంబానికి 5,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి, ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, నాయకులు జంపయ్యా,దాచేపల్లి రాజయ్య, గుర్రం బాలరాజు, గంధ మల్ల కిష్టయ్య,భాస్కర్,రవి,చింతల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి





## వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి ఆశీస్సులతో వెల్లంకి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని గ్రామ తాజా మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. వెల్లంకి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రైతులు వేసిన పంటకు నీరు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని అమ్మవారి ఆశీస్సులతో నీరు అంది పంట చేతికి వచ్చే విధంగా చూడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ వరికుప్పల బాబురావు, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, వరికుప్పల శంకరయ్య, వరికుప్పల సత్తయ్య, వరికుప్పల శ్రీశైలం, వరికుప్పల గోవర్ధన్, వరికుప్పల మల్లేష్, వరికుప్పల విజయ్, వరికుప్పల శ్రీనివాస్, వరికుప్పల కాశీరాం, వరికుప్పల భాస్కర్, పాశం సతీష్ రెడ్డి, ఈసం ప్రభాకర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలో మౌలిక సమస్యలపై సిపిఎం పార్టీ సర్వే

**వరంగల్, అక్షిత బ్యూరో:**



కాశీబుగ్గ 13వ డివిజన్ ఎంహెచ్ నగర్ లో తీవ్రమైన మంచినీటి సమస్యలలతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ హమ్మద్,వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు అన్నారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో కాలనలల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రేషన్ కార్డులు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు,లేవని గ్రామాల్లో ఎక్కువమంది ఉన్నారని వెంటనే ఆ సమస్యలను ప్రభుత్వం అధికారులు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. అలాగే ఇల్లు లేక చాలామంది బాధపడుతున్నారని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల వెంటనే పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ సర్వేను నిర్వహిస్తున్నామన్నారు. మార్చి నెల మొత్తం సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యలను వెలికి తీసి వాటిపై పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించే దిశగా పార్టీ పనిచేస్తుందని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు చేయాలని ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, రైతుబంధు పోడు భూములకు పట్టాలు గ్రామీణ ప్రాంతంలో వేసవి వస్తున్నా సందర్భంగా తీవ్రమైన మంచినీటి కొరత వీటన్నిటిని పరిష్కారం వెంటనే ప్రభుత్వం చేపట్టాలని సందర్భంగా బషీర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి స్వామి, స్వరూప, రేణుక, రమణమ్మ, రెహమాన్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశత్తు తాటి చెట్టు పై నుండి పడి కార్మికుడు మృతి...!

### ఉప్పలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...!!

### కేజీ కేవీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట మల్లయ్య గౌడ్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా దేవరుప్పల మండలం చిన్న మడ్దూరు గ్రామానికి చెందిన గూడ ఉప్పలయ్య తండ్రి వెంకటయ్య రోజువారి వృత్తిలో భాగంగా... ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో... కాలుజారి కిందపడి అక్కడికక్కడే మరణించడం జరిగింది... వారికి కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా కమిటీ నివాళులర్పిస్తూ... వారి కుటుంబానికి పగడా సానుభూతి తెలియజేస్తున్న అలాగే ప్రభుత్వం వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గేషయా ఇవ్వాలని... వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని... కేజీ కేవీఎస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య డిమాండ్ చేశారు. మృతుడు ఉప్పలయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని దేవరుప్పుల, జనగామ జిల్లా కేజీ కేవీఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.






www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# దక్షిణాది ఆందోళనలూ సనాతన సమర్థకులూ

మార్చి 22న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం దేశవ్యాపితంగా చర్చకు దారితీస్తున్నది. ఏకపక్షంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయడం దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందనే ఆందోళనతో జరుగుతున్న ఈ సమావేశానికి హాజరవుతున్నట్టు కేరళ, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పినరయి విజయన్, రేవంత్ రెడ్డి, సిద్దరామయ్య ప్రకటించారు. ప్రతిపక్షంలో వున్న వైఎస్‌ఆర్ పార్టీ అధినేత జగన్‌నూ, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు. ఒరిస్సా బిజెపి ముఖ్యమంత్రి చరణ్ మాఝీని, బెంగాల్ తృణమూల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని కూడా పిలిచారని చెబుతున్నారు. ఇంకా ఆప్ వంటి పలు రాజకీయ పార్టీల అధినేతలను కూడా ఆహ్వానించారు. 'ఇండియా' వేదిక 2024 ఎన్నికలతో ముగిసిపోయిందని సిపిఎం సమన్వయకర్త ప్రకాశ్ కరత్ చెప్పిన నేపథ్యంలో–రాజకీయ చర్చ కాకపోయినా రాజ్యాంగ అంశంపై జరిగే ఒక విస్తృతమైన రాజకీయ సమీకరణ వేదికగా ఈ సమావేశం దృష్టిని ఆకర్షించడంలో ఆశ్చర్యం లేదు. సరిగ్గా ఈ నేపథ్యంలోనే హిందీని బలవంతంగా రుద్దడం కూడా పునర్విభజన చర్చకు తోడై వేడి పెరిగింది.




### ఎదురు దాడి దేనికి?

ఈ సమావేశం ఇంకా జరగక ముందే బిజెపి, దాని భాగస్వాములైన టిడిపి, జనసేన వంటివి ప్రత్యక్షంగా పరోక్షంగా దాడి చేస్తున్నాయి. బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు ఎంపి లక్ష్మణ్ దేశాన్ని విభజించే రాజకీయాల కోసం చెన్నైలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కలసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఈ దేశం ఏమైనా కేక్‌లా కోసుకు తినడానికా అంటూ ఎ.పి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం జయకేతనం సభలో చేసిన వ్యాఖ్య ఇందుకు పరాకాష్ట. ఇదేదో భాషల మధ్య, ఉత్తరాది దక్షిణాది మధ్య, మతాల మధ్య యుద్ధమన్నట్టు పవన్ వ్యాఖ్యలు సాగాయి. తెలుగువారి పట్ల తమిళులు వివక్ష చూపిస్తారని ఆరోపించడమే గాక షరామామూలుగా తన సనాతన మంత్రంతో లౌకికతత్వంపైన విశృంఖల వ్యాఖ్యలకు ఆయన పాల్పడ్డారు. అసలు వివాదానికి కారణమైన కేంద్ర బిజెపిని నెత్తినెత్తుకుని ఉత్తరాది, దక్షిణాది తేడాలేమిటని లౌకిక పార్టీలపై చిందులేశారు. మరోవైపున మంత్రి లోకేశ్ అనేక భాషలు నేర్చుకుంటే తప్పేమిటని హిందీ రుద్దే ప్రయత్నాలకు వంత పాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విషయానికి వస్తే నియోజకవర్గాలు తగ్గుతాయనేది కేవలం ఊహాగానంగా వుందంటూ దాటవేశారు (మళ్లీ ఆయనే 2029 నాటికి మహిళా రిజర్వేషన్ కింద ఎ.పి శాసనసభలో 70 స్థానాలు పెరుగుతాయని సభ సాక్షిగా ఊహించి చెప్పారు. లోక్‌సభలో పెరగకుండా శాసనసభలో మాత్రమే పెరిగే అవకాశముండదని వేరే చెప్పనవసరం లేదు.). దక్షిణాదికి ఒక్క సీటు కూడా తగ్గబోదని హోంమంత్రి అమిత్ షా ఇటీవల చెప్పడాన్ని ఇలాంటి వారు ప్రస్తావిస్తున్నారు. కానీ ఇక్కడ తగ్గకపోయినా అ క్కడ పెరిగితే కథ మళ్లీ మొదటికి వస్తుంది కదా అని దక్షిణాది నాయకులు వేసే ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు. కనుక పునర్విభజన అయినా, హిందీ భాషను రుద్దడమైనా పూర్తి వివరాలు చెప్పకుండా కేంద్రం ఏకపక్షంగా వ్యవహరించడం వల్ల ఉత్పన్నమైన పరిస్థితి ఇది. పవన్ వంటి వారు దక్షిణాది మోడీల్లా మారిపోయి ఎదురు దాడి చేసినంత మాత్రాన, చంద్రబాబు, లోకేశ్ దాటేసినంత మాత్రాన ఒక వాస్తవ సమస్య లేకుండా పోదు. బిజెపితో అనుకూలంగా వుండే జగన్ కూడా తమ ఎంపీల సమావేశంలో ఈ అంశంపై పూర్తి చర్చ తర్వాతే నిర్ణయం తీసుకోవాలని చెప్పారని అంటున్నారు. చెన్నై సమావేశానికి ఆయన కాకపోయినా వైసిపి ఎంపీలు హాజరయ్యే అవకాశముందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి గానీ నిజంగా ఏం జరుగుతుందో చూడాలి. ముందే చెప్పినట్టు ఈ విషయం వరకూ బిఆర్‌ఎస్ కూడా హాజరవుతానని ప్రకటించింది. కాకపోతే ఆ సమయంలో కూడా రేవంత్ సర్కారుకు సంస్కారం లేదనీ, స్టాలిన్‌కు సంస్కారం వుంది గనక పిలిచారని కెటిఆర్ వ్యాఖ్యానించారు. 2023 శాసనసభ ఎన్నికలకు కాస్త ముందు నుంచి బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ బిజెపిపై విమర్శలు తగ్గించి కాంగ్రెస్ పైనే కేంద్రీకరించడం తెలిసిన విషయమే. ఏతావాతా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక పరిస్థితి కూడా ఈ దక్షిణాది సమ్మేళనంలో ఎలా వ్యక్తమవుతుందనేది మరో అంశం.

### పునర్విభజన రహస్యం?

ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నట్టు నియోజక వర్గాల తగ్గింపు అనేది ఊహాజనితమైన ప్రశ్న కాదు. పినరయి విజయన్ దీనిపై స్పష్టమైన ప్రకటనే చేశారు. గతంలో చాలా సార్లు చెప్పుకున్నట్టు జాతీయ విధానంలో భాగంగా జనాభా తగ్గింపు కృషిలో జయప్రదమైన దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గించడం కన్నా పొరబాటుండదు. అదే సమయంలో బీహార్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలు జనాభా విపరీతంగా పెరుగుతున్నా అదుపు చేయనందుకు సత్కరించినట్టు సీట్లు పెంచడమూ తప్పే అవుతుంది. చంద్రబాబు, స్టాలిన్ కూడా ఏ అధ్యయనం లేకుండా చెబుతున్నట్టు జనాభా పెంచేయమని పిలుపివ్వడమూ కాదు. కేంద్ర విధానం రాజ్యాంగబద్ధంగా శాస్త్రీయంగా వుండాలని పినరయి తన ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రతి రాష్ట్రానికీ ఇప్పుడున్న సీట్ల శాతం తగ్గకూడదు. జనాభా తగ్గించినందుకు సీట్ల తగ్గింపు శిక్ష కాకూడదు. 1952, 1963, 1973లో అంటే ప్రతి దశాబ్దికి ఒకసారి జనాభా లెక్కల తర్వాత నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అయితే 1976లో 42వ రాజ్యాంగ సవరణతో దాన్ని నిలిపేసి 2001 తర్వాత మళ్లీ చేపట్టాలని నిర్ణయించారు. ఈలోగా జనాభా నియంత్రణను ప్రోత్సహించి వివిధ రాష్ట్రాల మధ్య జనాభా అసమానతలు తగ్గించాలనేది ఇక్కడ ఉద్దేశం. 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం దీన్ని 2031 వరకూ నిలిపేశారు. ఇప్పుడు హఠాత్తుగా ఆ చర్చ ముందుకు తెచ్చిన కేంద్రం దక్షిణాది రాష్ట్రాలకు జనాభా నిష్పత్తి ప్రకారమే సీట్లు వుంటాయి గానీ తగ్గబోవని మాట్లాడుతున్నది. అయితే ఇక్కడ సమస్య ఏమిటో పినరయి సూటిగానే లేవనెత్తారు. సీట్ల నిష్పత్తిని కాపాడతారా లేక జనాభా నిష్పత్తిని కాపాడతారా? ఇందులో ఏది పాటించినా సీట్లు తగ్గుతాయని తేల్చిచెప్పారు. గతంలో 1952లో అప్పటి దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటా లోక్‌సభలో 25.35 శాతం వుంటే 1967 నాటికి అది 24.13 శాతానికి తగ్గింది. 1977లో వున్నవాటిని స్తంభింపచేసేనాటికి ఈ వాటా 23.85 శాతానికి దిగజారింది. మామూలుగానే ఇంత తగ్గుదల కనిపిస్తుంటే ఇప్పుడు పెద్ద ఎత్తున జరిగిన జనాభా తగ్గింపు తర్వాత ఇది మరీ కోత పడటం అనివార్యం. కనుకనే పినరయి వంటి వారు ముందు మీ పునర్విభజన ప్రాతిపదిక ఏంటో చెప్పి సీట్ల విషయంలో న్యాయం జరిగేలా హామీ కల్పించి తర్వాతే అడుగు ముందుకేయాలంటున్నారు. ఇదేదో సీట్లు, పార్టీల సమస్యగా చూస్తే పొరబాటు.


# మూడు బూతులు ఆరు తిట్లులా సభలు..!

## అన్ పార్లమెంటరీ పదజాలం నియంతృత్వానికి నిదర్శనం

### తెలంగాణ విద్యావంతుల వేదిక



చట్ట సభల్లో సాంప్రదాయకమైన సభా మర్యాదలను మరిచి గౌరవప్రదంగా వ్యవహరించాల్సిన ప్రజా ప్రతినిధుల తీరును చూసి కింది స్థాయి నేతలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు. ముఖ్యమంత్రులు సైతం స్థాయిని మరిచి పేట్రేగిపోతున్నారు.ఆ మాట్లాడే విధానం ఎట్రాక్షన్ అనుకుంటున్నారో.! ప్రెస్టేషన్ అనుకుం టున్నారో.! వారికే అర్థంకాని దుస్థితి. ఈ పదజాలం వాడొచ్చా.! వాడకూడదా.! అని వెనుక ముందు ఆలోచన చేయడం లేదు. అమాంతం అనేస్తున్నారు. జర్నలిజం పేరుతో బూతులు వాడుతు న్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జర్నలిజం ఐనా, మరెవరు ఐనా, రాజ్యాంగ పరిభాషకు లోబడే వ్యవహరించాలి. అదుపు తప్పి తప్పు చేస్తే చట్టాలు ఉన్నయి కథా.! ఆవైపుగా చర్యలు గైకొనాలి. జర్నలిజంలో ఉంటేనే ప్రశ్నించాలనేది సరికాదు.! సాధారణ పౌరుడు పాలకులను నిలదీసే హక్కు ఉంది.! స్వతంత్రంగా మాట్లాడే స్వేచ్ఛ ఉంది.! చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టం పరిధిలోకి తీసుకోవచ్చు.కాని పరుష పదజాలం వాడినవారికి పరుష పదజాలం వాడితే సమస్య సద్దుమనిగిపోతుందనేది ఉహాజనితమైనది మాత్రమే.! అడ్డగోలు పదజాలంతో రేపటి తరానికి ఈ లీడర్లు ఏం సందేశం ఇవ్వదలుచుకున్నారు.? ఎటువైపు ప్రయాణం చేస్తున్నారు.! భ్రష్టు పట్టిపోయిన ఈ రాజకీయ వ్యవస్థలు సమాజానికి ఏం మేలు చేస్తాయి.? చట్ట సభలలో మాటలు అదుపు తప్పితే సాధారణ జనం ఏమనుకుంటారనో ఇంగిత జ్ఞానం కూడా ఉండదా..! భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసినవారు భావప్రకటన స్వేచ్ఛకు పరిమితులు ఉన్నాయన్న సంగతిని మరిచి అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్నారు. ఏం మాట్లాడుతున్నారో, ఏం ట్వీట్ చేస్తున్నారో సోయి లేకుండా పోయింది. ఎలాపడితే అలా అనేస్తున్నారు.ప్రత్యర్థి పార్టీ నేత అయితే చాలు ఎంతటి మాట ఐనా అనేస్తున్నారు. విమర్శలు,ప్రతివిమర్శలు రాజకీయాలలో రోతను తలపిస్తున్నాయి. తిట్లు, బూతులు, శాపనార్థాలు కొత్త ట్రెండ్ గా మారిపోయినాయి. ప్రధాన మీడియా సైతం నైతికతను మరిచి రేటింగ్ కోసం పదే పదే ప్రసారం చేస్తున్నారు. అసంబద్ధమైన పదజాలంపై కనీసం చర్చ పెట్టడం లేదు, ఖండించడం లేదు.యల్లో మీడియా ఐతే పాలకుల మెప్పు కోసం అన్ పార్లమెంటరీ పదాలను పతాక శీర్షికలో వాడుతు న్నారు. కనీసం హెచ్చరికలు కూడా జారీ చేయడం లేదు.నేతలను చూసి కిందిస్థాయి కార్యకర్తలు కూడా సామాజిక మాధ్యమాలలో బూతులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.చట్ట సభలు అంటేనే చర్చా వేదికలు కదా.! ప్రజల ఆకాంక్షలు చర్చిం చాల్సిన చోట వ్యక్తుల గురించి చర్చలు జరుగుతున్నాయి.చట్ట సభలు తిట్ల సభలుగా మారిపోతున్నాయి. ప్రజాప్రతినిధులు ఒక ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నామన్న సోయి కూడా లేకుండా పోతుంది. తమ ప్రాంత సమస్యలను చట్ట సభలలో ప్రస్తావించకుండాఅధినేతల మెప్పుకోసం ఎంతకైనా దిగజారి మాట్లాడుతున్నారు.శత్రు దుర్భేద్యమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ప్రజాప్రతినిధి కావడానికి ఎన్నికల సమయంలో అనేక సమస్యలను ఎజెండాగా తీసుకొని ప్రజల వద్దకు వెళతారు. గెలుపొందిన అనంతరం వ్యవస్థీకృతమైన ఎజెండా పక్కకు నెట్టి వ్యక్తిగత ఎజెండాకు ప్రాధాన్యత ఇస్తున్నారు.సభకు పోయే ముంధు ఏమి మాట్లాడాలో ముంధస్తు ప్రిపరేషన్ లేకుండా పోయింది.మంత్రులైతే ప్రతిపక్షాలు అడిగే ప్రశ్నలకు ఆచరణాత్మకమైన సమాధానాలు చెప్పడం లేదు.పైగా ప్రశ్నలు సంధించిన సభ్యుల పై ప్రతి విమర్శలకు దిగుతున్నారు.ప్రతిపక్షాలు కూడా నిర్మాణాత్మకమైన సూచనలు చేసే పరిస్థితి లేదు. ప్రభుత్వాన్ని ఏలా బద్నాం చేయాలనే ఆలోచన తప్ప అభివృద్ధికి సంబంధించిన చర్చలు చేయడం లేదు.గతం వర్తమానం బేరీజు వేసుకోవడంలో పోటిపడుతున్నారే తప్ప ప్రజల కేంద్రం గా చర్చలు చేయడం లేదు.జరిగిన అభివృద్ధి ఏమిటి.? ఇంకా ఏలాంటి అభివృద్ధి నమునాలను రుపొందించాలనే చర్చలకు చట్ట సభలలో తావు లేకుండా పోయింది. పరస్పర విమర్శలతోనే సభా సమయాన్ని వృధా చేస్తున్నారు.విమర్శలు, ఆరోపణలు ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజం. కాని మన పొలిటీషియన్లు ఆ స్థాయిని ఎప్పుడో మర్చిపోయారు. ప్రజాస్వామికబద్ధమైన చర్చలే కనపడటం లేదు. బూతే మంత్రం, బూతు పదాలే లోకంగా మారిపోయారు. తెలుగు రాష్ట్రాలలో నేతల తీరు చూస్తే వీళ్ల మన పొలిటీషియన్లా.! అసహించుకోకమానరు. సింపుల్ గా చెప్పాలంటే తెలంగాణ రాష్ట్రంలో బూతు రాజకీయం ఎక్కువైపోయింది. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనే తేడా లేదు.అన్ని పార్టీల నేతలు బూతు పురాణంలో పోటీపడుతున్నారు.ఒకరని మించి ఒకరు రెచ్చిపోతున్నారు.ప్రజలు వింటున్నారు. ఏమనుకుంటారో అనే స్పృహలేకుండా చెలరేగిపోతు న్నారు. ఏమైనా అంటాం..ఎంతకైనా దిగజారుతాం..ఎవరినైనా తూలనాడుతాం అనే ధోరణికి చేరుకున్నారు.నోటికి అడ్డూ అదుపు లేదు.మాటమీద ఏలాంటి నియంత్రణ లేదు.ఒకప్పుడు బూతులుగా భావించేవన్ని ఇప్పుడు రాజకీయాలలో మాత్రం వాడుకపదాలుగా వాడేస్తున్నారు.అనడానికి, వినటానికి ఎబ్బెట్టుగా అనిపించే మాటలన్ని ఇప్పుడు అలవోకగా పలికేస్తున్నారు.ఏ పొలిటికల్ స్పీచ్ చూసినా ఇదే తీరు. ఏ ప్రెస్ మీట్ చూసినా ఇదే కథ.ఎవరి ట్విట్టర్ ఓపెన్ చేసినా ఇదే గోల.. నువ్వొకటంటే నేను వంధంటా అని బహిరంగంగానే చెబుతున్నారు.అగ్రనేతలు కూడా ప్రత్యర్థుల విమర్శలకు గట్టిగా కౌంటర్లు ఇవ్వాలని నేతలని ప్రోత్సహిస్తున్నారనే వాదనల మధ్య మూడు బూతులు, ఆరు తిట్లుగా సాగుతుంది రాజకీయం.అన్ పార్లమెంటరీ పదజాలాన్ని ఉపయోగించడమంటే నియంతృత్వాన్ని ప్రోత్సహించడమే. చట్ట సభలలో అదుపు తప్పుతున్న వాక్ స్వాంతంత్ర్యానికి ముగింపు పలకాల్సిన అవసరం ఉన్నది.ఆరితేరిన సీనియర్ నాయకులైనా.! వీల్లకు హిత బోధన చేయాలి.! పదుల శాఖలు నిర్వహించిన రాజకీయ కురు వృద్దులు ఉన్నరు కదా.! గతంలో సభా సమావేశాలు ఎంత పద్దతిగా జరిగినవో వారికి తెలుసు కథా.! జూనియర్లకు సీనియర్లు పద్దతిగా, ప్రజల కోణంలో మాట్లాడాలని మార్గ నిర్ధేశనం చేయాల్సిన అవసరం ఉన్నది.చట్ట సభల నిర్వహణ తీరుపై శిక్షణా తరగతులు పెట్టాలి. మీడియా ప్రజాస్వామిక విలువలను కాపాడే దిశగా విస్తృతమైన చర్చలు పెట్టాలి. తప్పుని తప్పనాలి, ఒప్పుని ఒప్పనాలి. మేధావులు,విద్యావంతులు ముక్త కంఠంతో స్పందించాలి. బహిరంగంగానే ఎండగట్టాలి.ప్రజలు ఈసడించుకునే పద జాలానికి ముగింపు పలకాల్సిన అవసరం ఉన్నది.! సామాజిక మాధ్యమాలలో పరుష పదజాలాన్ని నియంత్రణ చేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధమైన పరిభాషకు ప్రాధాన్యత దక్కాలి. ఆ వైపుగా ప్రజాస్వామ్య వ్యవస్థలో, చట్ట సభలలో చర్చలు జరగాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఆకాంక్షిస్తుంది.



పందుల సైదులు
న్యాయవాది
తెలంగాణ విద్యావంతుల వేదిక
9441661192

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ఛాంపియన్స్ ట్రోఫీతో పాక్‌కు తీవ్ర నష్టం

## దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయిన బోర్డు

**అక్షిత ప్రతినిధి :**

2025 ఛాంపియన్స్ ట్రోఫీ వల్ల పాకిస్థాన్?కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన పాక్? ఆర్థికంగా భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. టోర్నమెంట్ నిర్వాహణతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయినట్లు కథనాలు వస్తున్నాయి. దీంతో నష్టాన్ని పూడ్చుకోవడానికి బోర్డు సతమతమవుతోంది. ఆటగాళ్ల ఫీజులు తగ్గించే ఆలోచన చేస్తున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్? ఆతిథ్య హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ స్టేడియాల రెనొవేషన్ పనులపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే 58 మిలియన్ డాలర్లను రావల్పిండి, లాహోర్, కరాచీ స్టేడియాల ఆధునీకరణ పనుల కోసం వెచ్చించింది. ఇక ఈవెంట్ సన్నాహాల కోసం మరో 40 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు 98 మిలియన్ డాలర్ల ఖర్చు అయ్యింది! అయితే హోస్టింగ్ ఫీజు కింద పీసీబీకి 6 మిలియన్ డాలర్లే అందినట్లు తెలుస్తోంది. మరోవైపు టికెట్ విక్రయాలు, స్పాన్సర్?షిప్?లు కూడా అంతంత మాత్రంగానే వచ్చాయి. దీంతో పీసీబీకి దాదాపు 85 మిలియన్ డాలర్లు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఇది పీసీబీకి కోలుకోలేని దెబ్బ అనే చెప్పుకోవాలి. పీసీబీ ఇంతటి భారీ నష్టాన్ని పూడ్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆటగాళ్ల ఫీజుల్లో కోత విధించాలని డిసైడ్ అయ్యిందట. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును రూ.40 వేల నుంచి రూ.10 వేలకు పీసీబీ ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా తగ్గించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. అలాగే ఆటగాళ్లకు 5 స్టార్ హోటల్ వసతులను కూడా తగ్గించి, ఎకానమీ హోటళ్లతో సర్దుకోవాలని బోర్డు సూచించినట్లు సమాచారం.దాదాపు 29ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్?కు ఆతిథ్య హక్కులు దక్కించుకుంటే స్వదేశంలో పాక్ ఆడింది ఒక్క మ్యాచ్ మాత్రమే. అందులోనూ పాకిస్థాన్ ఓడింది. హైబ్రిడ్ మోడల్? వల్ల భారత్?తో మ్యాచ్? దుబాయ్?లో ఆడగా, బంగ్లాదేశ్?తో జరగాల్సిన మూడో మ్యాచ్? వర్షం కారణంగా రద్దైంది.

# ఆరో టైటిల్ కోసం సిద్ధమౌతున్న చెన్నై

## పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో జట్టు

## బౌలింగ్ విభాగంలోనూ బలంగా చెన్నై




**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి అన్ని జట్లు సమూల మార్పులతో బరిలో దిగుతున్నాయి. చాలా జట్లకు సారధులు కూడా మారిపోయారు. గత సీజన్‌లో గ్రూప్ దశకే పరిమితమైన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి అదరగొట్టేందుకు ప్లేయింగ్ 11 సిద్ధం చేస్తోంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఐదు సార్లు టైటిల్ సాధించిన సీఎస్కే ఆరవ టైటిల్ కోసం అన్ని అస్త్రాల్ని సిద్ధం చేస్తోంది. ఈసారి సీఎస్కే జట్టులో సామ్ కుర్రాన్, డెవాన్ కాన్వే, రవిచంద్రన్ అశ్విన్, మహీంద్ర సింగ్ ధోని, రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే టీమ్ పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో ఉంది. ఇక బౌలింగ్ విభాగంలో పతిరానా, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్ వంటి ఆటగాళ్లతో బలంగా ఉంది. ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను రుతురాజ్ గైక్వాడ్ -డెవాన్ కాన్వే ప్రారంభించవచ్చని తెలుస్తోంది. లేదా డెవాన్ కాన్వే-రచిన్ రవీంద్ర ఓపెనర్లుగా దిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇక దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్ మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంటుంది. ఆల్ రౌండర్ కోటాలో శివమ్ దూబే, సామ్ కుర్రాన్, రవీంద్ర జజేజాలకు తిరుగులేదని చెప్పవచ్చు. ఇక పేసర్లుగా మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ ఉంటే స్పిన్నర్‌గా అశ్విన్ కీలకం కానున్నాడు. మహీంద్ర సింగ్ ధోనీ కెప్టెన్ కాకపోయినా అంతా అతని కన్నుసన్నల్లోనే నడవనుంది. రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, దీపక్ హుడా లేదా రాహుల్ త్రిపాఠి లేదా విజయ్ శంకర్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోని, రవిచంద్రన్ అశ్విన్, సామ్ కుర్రాన్, మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ బెంచ్‌కు పరిమితమయ్యే ఆటగాళ్లలో ఖలీల్ అహ్మద్, నూర్ అహ్మద్, షేక్ రషీద్, ముకేష్ చౌదరి, గుర్నప్రీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, కమలేష్ నాగర్కోటి, రామకృష్ణ ఘోష్, శ్రేయస్ గోపాల్, వంశ్ బేడి, ఆండ్రీ సిద్ధార్థ్, జామీ ఓవర్టన్ ఉండవచ్చు.





# ఎంఎస్‌ఎంఈలపై ప్రభుత్వం శీతకన్ను

## కాగితాలకే పరిమితమైన నూతన పాలసీ

## ఇతర రాష్ట్రాలతో మార్కెటింగ్ సమస్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఉపాధి రంగానికి ఆయువు పైట్టెన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) రంగం తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నది. రాష్ట్ర ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పారిశ్రామిక అనుకూల విధానాలతో ఎంఎస్ఎంఈ రంగం ఎంతగానో వృద్ధి చెందింది. ఇంజినీరింగ్, కెమికల్స్, మెటల్, ఆహార ఉత్పత్తులు రాష్ట్ర అవసరాలను తీర్చడంతోపాటు ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి అయ్యేవి. అయితే గత కొంతకాలంగా గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి తీవ్ర పోటీ ఏర్పడినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అక్కడి ప్రభుత్వాలు ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల తక్కువ ధరకే వారు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలను పూర్తిగా విస్మరించడం వల్ల ఆయా రాష్ట్రాల పోటీని తట్టుకునే పరిస్థితి లేకుండా పోయిందని వారు పేర్కొంటున్నారు. ఈ రంగాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ఎంఎస్ఎంఈ-2024 పాలసీ కాగితాలకే పరిమితం కావడంతోపాటు ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహకాలు అందకపోవడంతో చిన్న..చితక సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

### గిరాకీ అంతంతే..

ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు గిరాకీ లేకుండా పోతున్నది. ఇతర రాష్ట్రాల నుంచి పోటీ తీవ్రతరం కావడంతో కొనేవాళ్లు కరువయ్యాయని పరిశ్రమ వర్గాలు వెల్లడిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధానంగా ఆహార పదార్థాలు, కెమికల్స్, మెటల్ ఉత్పత్తులు, ఎలక్ట్రికల్ యంత్రాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, రబ్బర్, ప్లాస్టిక్ ఉత్పత్తులు, అల్లిక-దుస్తుల ఉత్పత్తులు తయారవుతున్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి ఆహార పదార్థాల నుంచి పోటీ ఎదురవుతుండగా.. మహారాష్ట్ర, గుజరాత్ నుంచి ప్లాస్టిక్, కెమికల్స్, తమిళనాడు నుంచి యంత్రాలకు పోటీ ఎదురవుతున్నదని చెబుతున్నారు. ఉత్పత్తి వ్యయంకన్నా తక్కువ ధరకు ఆయా రాష్ట్రాలు మార్కెటింగ్ చేస్తున్నాయని, దీనివల్ల ఉత్పత్తులు అమ్ముకోలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వారు వాపోతున్నారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ కూడా రంగంలోకి దిగిందని, ఆయా రాష్ట్ర ఉత్పత్తులను తెలంగాణలో ప్రమోట్ చేయడానికి ఆ రాష్ట్రం పెద్ద ఎత్తున తాయిలాలు ప్రకటిస్తున్నది. ఇప్పటికే మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు ఫార్మా, ఆహార ఉత్పత్తుల పరిశ్రమలను ఆకర్షించేందుకు తరచూ రాష్ట్రంలోని పరిశ్రమ వర్గాలతో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. ఓ వైపు రాష్ట్రంలో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం, మరోపక్క ఇతర రాష్ట్రాలు పిలుస్తుండడంతో ఎంఎస్ఎంఈలు పక్క రాష్ట్రాలకు వెళ్లే అనివార్య పరిస్థితులు ఏర్పడుతున్నట్లు చెబుతున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# భారీగా పెరిగిన భారత్ ఫారెక్స్ నిలువలు.. వెల్లడించిన ఆర్‌బీఐ డేటా..!

**అక్షిత ప్రతినిధి :**

భారతదేశ ఫారెక్స్ నిలువలు భారీగా పెరిగాయి. గతవారం ఫారెక్స్ నిల్వలు 15.267 బిలియన్లు పెరిగాయని రిజర్వ్ బ్యాంక్ డేటా పేర్కొంది. దాంతో దేశం మొత్తం విదేశీ మారక ద్రవ్య నిలువలు 653.966 బిలియన్లకు చేరాయి. గత మూడేళ్లలో ఒక వారంలో అత్యధికంగా పెరగడం ఇదే తొలిసారి. దాదాపు నాలుగు నెలలుగా విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. ఇటీవల 11 నెలల కనిష్ఠానికి చేరుకున్నది. ఆ తర్వాత హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. గత సంవత్సరం సెప్టెంబర్ మొదటల్లో భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి 704.89 బిలియన్ డాలర్లకు చేరాయి. అప్పటి నుంచి ఫారెక్స్ నిలువలు వరుసగా తగ్గుతూ వచ్చాయి. ప్రస్తుతం గరిష్ఠ స్థాయితో పోలిస్తే 7శాతం తక్కువగా ఉన్నాయి. రూపాయి పతనం నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ జోక్యం వల్లే విదేశీ మారక ద్రవ్యం నిలువలు తగ్గడానికి కారణమని భావిస్తున్నారు. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి ఇప్పుడు ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో అతిపెద్ద భాగమైన.. భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు (%ఖీజాూ%) 557.282 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ డేటా పేర్కొంది. ఈ డేటా ప్రకారం.. ప్రస్తుతం బంగారు నిల్వలు 74.325 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న నిలువలు దాదాపు 10 నుంచి 11 నెలల అంచనా వేసిన దిగుమతులకు సరిపోతాయని అంచనా. 2023లో భారత్ విదేశీ మారక ద్రవ్య నిల్వులకు దాదాపు 58 బిలియన్లు పెంచగా.. 2022లో 71 బిలియన్లు తగ్గాయి. 2024లో 20 బిలియన్లకుపైగా పెరిగాయి.

# విజయవాడలో సత్తా చాటిన హైదరాబాద్ లోని బిఎస్ఆర్ మార్షల్ ఆర్ట్స్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

హెచ్ఎంటి హిల్స్ షంషీగూడ లో ఉన్న బిఎస్ఆర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ పి భాస్కర్ ఆధ్వర్యంలో విజయవాడలో అజిత్ సింగ్ నగర్ లోని గుజ్జాల సరళ దేవి కళ్యాణ మండపంలో వై ఎం సి ఏ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఛాంపియన్షిప్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే కుంపు వంటి వాటి లో విద్యార్థులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు ఆత్మరక్షణకు ఇవి ఉపయోగపడతాయి అన్నారు



చదువుతోపాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వివరించారు వ్యక్తిగత కథ కటస్, ఫైట్స్ అంశాల్లో పోటీలు నిర్వహించారు సుమారు 600 మంది క్రీడాకారులు తలపడ్డారు, మాస్టర్ పీ భాస్కర్ మాట్లాడుతూ మూడు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మోడల్స్, ఒకటి బ్రాస్ మెడల్స్ సొంతం చేసుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు

# హాస్టల్ వార్డెన్ గా శ్రావణి ఎంపిక

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ఎస్సీ సంక్షేమ శాఖలో హాస్టల్ వార్డెన్ గా మిర్యాలగూడ పట్టణానికి చెందిన కొప్పోలు శ్రావణి ఎంపికైంది. సోమవారం విడుదల చేసిన టీజీపీఎస్సీ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 902 జోనల్ స్థాయిలో 225 ర్యాంకు సాధించింది. ఇలాంటి కోచింగ్ లేకుండా ఇంటి వద్దనే ప్రిపరేషన్ అయి కేవలం ఒకటి రెండు సార్లు మాత్రమే గ్రంథాలయానికి వెళ్లి అవసరమైన మెటీరియల్ సేకరించి సొంతంగా ప్రిపేర్ అయింది. భర్త నాగవెల్లి వెంకన్న త్రిపురారం మండలం రాజేంద్రనగర్ లో ప్రభుత్వ టీచర్ గా పని చేస్తున్నాడు. అతని ప్రోత్సాహంతో చదివి మొదటిసారే హాస్టల్ వార్డెన్ గా ఎంపిక అయింది. ఆమెకు తల్లిదండ్రులు కొప్పోలు నిరంజన్ కొప్పోలు సంధ్య ప్రోత్సహించారు.హాస్టల్ వార్డెన్ ఎంపిక కావడం పట్ల భర్త తల్లిదండ్రులతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తల్లిదండ్రుల చేతుల మీదుగా యూనిటీ పాన్ షాప్ ను ప్రారంభించిన యువకుడు....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ఎదురుగా యూనిటీ పాన్ షాప్ ను అల్వాల రాజేష్ తన తల్లిదండ్రుల చేతుల మీదగా ప్రారంభించారు. తల్లిదండ్రుల కంటే గొప్ప దేవులు ఇవ్వలేదు లేరని... అందుకోసమే వారి చేతుల మీదగా రిబ్బిన కట్టింగ్ చేయడం జరిగిందని అన్నారు. యువత స్వయంకృషితో ఎదగాలని... జీవితంలో నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఏదో ఒక పని చేసుకోవాలని... ఖాళీగా కూర్చోకుండా స్వయం శక్తితో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల కనకయ్య సుశీల, అల్వాల నర్సింగరావు, గుడ్ల మనోహర్, సిరిపాటి రాందాస్, అల్వాల నవీన్, రాజు, బబ్బులు, కోడూరు వెంకటేష్, బాలరాజు, అలవాల సిద్ధులు, శ్రీకాంత్, కర్రే అజయ్, గుడ్ల మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సిఎం రేవంత్ కి దామోదర్ రాజనర్సింహకి కృతజ్ఞతలు

**-తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు**

**కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఎస్సి వర్గీకరణ బిల్లు ను రాష్ట అసెంబ్లీ లో ప్రవేశపెట్టి చట్టం చేయబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి మాదిగల తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూన్నామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు.గత 30 సంవత్సరాల మాదిగల చిరకాల కోరిక నెరవేరపోతున్న తరుణంలో వర్గీకరణ బిల్లుకు చట్టం చేయబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి అండగా ఉండాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.నేడు వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టం చేస్తున్న సందర్భంగా మాదిగలంతా విజయోత్సవ ర్యాలీలు చేయడానికి సిద్ధంగా ఉండాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు.తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరిగిన పోరాటం చేశామని శ్రీనివాస్ మాదిగ అన్నారు. కనకరాజు నాయకత్వంలో తెలంగాణ ఉమ్మడి పతి జిల్లాల్లో బలమైన నిర్మాణం చేసి వర్గీకరణ పోరాటంలో ముందున్నామని అన్నారు. వర్గీకరణ బిల్లును తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఇతర మాదిగ ఎమ్మెల్యేలందరికీ కూడా తెలంగాణ మాదిగా హక్కుల దండోరా రాష్ట్ర కమిటి తరుపున నుండి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి ర్యాంక్ తో హెచ్ డబ్లుఓగా ఎంపికయిన కవిత

**మిర్యాలగూడ మార్చి 17 అక్షిత ప్రతినిధి :**

టీజీపీఎస్సీ సోమవారం విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ ఒన్, టూ ఫలితాల్లో మిర్యాలగూడ మేరెడ్డి రాంచంద్రరెడ్డి స్మారక గ్రంథాలయంలో చదివిన మేఘవత్ కవిత రాష్ట స్థాయిలో 329వ ర్యాంక్ సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యారు. త్రిపురారం మండలం వస్రాంతండా పరిధిలోని నడిమి తండాకు చెందిన కవిత గత కొంత కాలంగా ఎటువంటి కోచింగ్ లేకుండా స్వతహాగా ప్రిపేరయి ఉద్యోగం సాధించారు. కవిత ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు గిరిజన గురుకుల పాఠశాల ఇబ్రహీంపట్నం, ఇంటర్ అరవింద కళాశాల, డిగ్రీ సమత కళాశాల, పీజీ శాంతినికేతన్ కళాశాల మిర్యాలగూడలో పూర్తి చేశారు.కవిత రాష్ట స్థాయిలో ర్యాంక్ సాధించడం పట్ల బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# వెంకన్న సన్నిధిలో బీఎల్ఆర్



**మిర్యాలగూడ మార్చి 17 అక్షిత ప్రతినిధి :**

తిరుమల తిరుపతి దేవస్థానంలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సోమవారం దర్శించుకున్నారు. శ్రీవారి ఆశీస్సులతో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో, రైతులు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారికి తల నీలాలు అర్పించారు.

# దుకాణాలు సీజ్





**మిర్యాలగూడ మార్చి 17 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను మొండి బకాయిదారుల దుకాణాల సీజ్ చేసే కార్యక్రమం మునిసిపల్ అధికారులు సోమవారం రెండో రోజు చేపట్టారు. డోర్ నెంబర్ 18-1315, 18-1314, 18-1304లు 2015-2016 సంవత్సరాల నుండి రూ.2,10,336లు బకాయిలుండగా వాటికీ తాళలు వేసి స్వాధీనం చేసుకున్నారు.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

**భారత్-న్యూజిలాండ్ నిర్ణయం**



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిష్టోఫర్ లక్సన్ తో భేటీ- అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. న్యూజిలాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజిలాండ్లోని ఎన్ఆర్ఐలు నిలుస్తున్నారని ప్రశంసించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకరాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# ప్రధాని మోడీతో తులసీ గబ్బార్డ్ భేటీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత పర్యటనలో ఉన్న అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ వంటి ముప్పును ఎదుర్కోవడంలో సహకారం పెంపొందించే మార్గాలపై చర్చించినట్లు- సమాచారం. సమావేశం సందర్భంగా గబ్బార్డ్కు మోదీ గంగా జలం అందజేయగా.. మోదీకి ఆమె రుద్రాక్ష మాల బహూకరించారు. గడిచిన రెండు నెలల్లో ప్రధాని మోదీతో గబ్బార్డ్ రెండోసారి భేటీ కావడం గమనార్హం. అంతకుముందు రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్తో గబ్బార్డ్ సమావేశమయ్యారు. నిఘా సమాచారాన్ని పంచుకోవడంతోపాటు- భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఖలిస్థానీ ఉగ్ర సంస్థ సిక్కు ఫర్ జస్టిస్తో పాటు- దాని వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపైనా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాజ్నాథ్ కోరారు. అనంతరం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్తో తులసీ గబ్బార్డ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.



# డీ లిటిటేషన్పై ఉమ్మడి పోరు

**కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం**

**అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి**

**సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం**

**హైదరాబాద , అక్షిత ప్రతినిధి :**

:డీలిమిటేషన్కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. డిప్యూటీ- సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుపున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంద్భరంగా డీలిమిటేషన్పై చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్ కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటెషన్పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకోమని ప్రభుత్వం తనకు చెప్పిందన్నారు. డీలిమిటేషన్పై ఐక్యంగా పోరాడాలని ప్రాథమికంగా నిర్ణయించామని తెలిపారు. ఇది డీలిమిటేషన్ విషయంలో కేంద్రానికి వ్యతిరేకంగా చేస్తోన్న పోరాటంలో తొలి అడుగు అని పేర్కొన్నారు. భవిష్యత్లోనూ ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగు తాయన్నారు.

# గవర్నర్ ప్రశంసలందుకున్న ఫోటోగ్రాఫర్ విజయ్

**నల్లగొండ మార్చి 17 అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహించిన బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డ్స్ ఫంక్షన్ సోమవారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా నల్లగొండ జిల్లా ఆంధ్రజ్యోతి సీనియర్ ఫోటోగ్రాఫర్ ముచర్ల విజయ్ గౌడ్ కు అవార్డు, నగదుకు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ 2024 ఆగస్టు 19 న నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉత్తమ వార్త చిత్రాలకు గాను (బెస్ట్ న్యూస్ పిక్చర్)అవార్డు దక్కిందని ఈ అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందుకోవడంతో చాలా ఆనందంగా ఉన్నదన్నారు. గతంలోనూ పలు ఉత్తమ అవార్డులు అందుకొని అందరి ప్రశంసలు పొందడం జరిగిందన్నారు.ప్రజ సమస్యలను ఎత్తిచూపుతు ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఉద్యమ కాలంలో చాలా ఉత్తమ చిత్రాలు తనకు గుర్తింపుని తెచ్చాయని ఈ అవార్డ్ రావడం మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# యూనిక్ లవ్‌స్టోరీ..



30 రోజుల్లో ప్రేమించడం ఎలా?' సినిమాతో అలరించిన హీరో ప్రదీప్ మాచిరాజు తన సెకండ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను దర్శక ద్వయం నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. మేకర్స్ ఈ చిత్ర విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ఈ సినిమా వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా ఏప్రిల్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. 'ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, సాంగ్స్‌కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది. యూనిక్ పాయింట్‌తో రాబోతున్న ఈ సినిమా కచ్చితంగా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది. అలాగే ఇందులో ప్రదీప్, దీపికాల పాత్రలు మనల్ని సర్‌ప్రైజ్ చేస్తాయి' అని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: రథన్, డీఓపీ: ఎం.ఎన్. బాలరెడ్డి, ఎడిటర్: కోదాటి పవనకల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: ఆశిస్తేజ పులాల, కథ %–% మాటలు: సందీప్ బొల్లా.





# 'కిస్ కిస్ కిస్సిక్' రిలీజ్‌కి రెడీ

శివ్ హరే దర్శకత్వం వహించిన చిత్రం 'కిస్ కిస్ కిస్సిక్'. సుశాంత్, జాన్య జోషి, విధి నూతన నాయకానాయికలుగా ఈ సినిమాతో పరిచయం అవుతుండగా, విజరు రాజ్, మురళీ శర్మ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని గణేష్ ఆచార్య భార్య విధి ఆచార్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన గణేష్ ఆచార్య స్వయంగా కొరియోగ్రఫీ చేస్తున్నారు. అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఉన్న మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మల్టీ లాంగ్వేజ్‌లో గ్రాండ్ రిలీజ్ చేస్తోంది. ఈ చిత్రం ఈనెల 21న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో గణేష్ ఆచార్య మాస్టర్ మాట్లాడుతూ,'నన్ను, ఈ సినిమాని సపోర్ట్ చేసిన మైత్రీ మూవీ మేకర్స్ నవీన్‌కి, రవికి థ్యాంక్స్. 'పుష్ప 1, పుష్ప 2' ఈ రెండు చిత్రాలు కలిపి దాదాపు ఐదేళ్ళు వాళ్ళ కంపెనీలో పని చేశాను. వాళ్ళతో వర్క్ చేస్తున్నపుడు ఫ్యామిలీతో వర్క్ చేసినట్లుగానే వుంటుంది. ప్రతీదీ ప్లాన్‌గా చేస్తారు. ప్రతీదీ రెడీగా ఉంటుంది. నేను వర్క్ చేసిన బెస్ట్ కంపెనీ ఇది. పుష్ప2లో 'కిస్ కిస్ కిస్సిక్' సాంగ్ బిగ్ హిట్. ఇదే టైటిల్‌తో ఈ సినిమా ఈనెల 21న వస్తోంది. ఇందులో చాలా బ్యూటీఫుల్ కాన్సెప్ట్ ఉంది. ఇది ఫ్యామిలీ ఫిల్మ్. ఈ సినిమా హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలో అందుబాటులో ఉంది' అని అన్నారు.






# 'కోర్ట్' సినిమా నన్ను గెలిపించింది

'నేను ఈ రోజుదాకా స్క్రిప్ట్, ప్రేక్షకులు.. ఈ రెండు విషయాలనే నమ్మాను. స్క్రిప్ట్ మా టీమ్‌ని గెలిపించింది. ప్రేక్షకులు సినిమాను గెలిపించారు. 'కోర్ట్' సినిమా నన్ను గెలిపించింది. ఈ సినిమా విషయంలో నేను గర్వంగా ఫీలవుతున్నాను. రానున్న రోజుల్లో 'కోర్ట్' పేరు మారుమ్రోగుతుంది. ఈ సినిమా విజయానికి కారకులైన అందరికీ పేరుపేరున థ్యాంక్స్ చెప్పుకుంటున్నా' అని హీరో నాని అన్నారు. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో రామ్ జగదీష్ తెరకెక్కించిన చిత్రం 'కోర్ట్– స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. దీప్తి గంటా సహ నిర్మాత. ఈ నెల 14న విడుదలైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.

# దానికి అలవాటుపడితే కెరీర్ నాశనమే: దేవిశ్రీప్రసాద్

ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ మద్యం అలవాటుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ పాడ్ కాస్ట్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న దేవి మాట్లాడుతూ తనకు మద్యం తాగే అలవాటు అస్సలు లేదని చెప్పారు. కనీసం సిగరెట్ కూడా తాగనని, తాను వాటికి దూరంగా ఉంటానని చెప్పుకొచ్చారు. తన ఈవెంట్స్, షోలలో కూడా మందు ఉండదని చెప్పారు. ఫుడ్ మాత్రం అన్ని రకాలుగా ఉంచుతామని తెలిపారు. కేరీర్ కోసం తాను మద్యానికి దూరంగా ఉంటున్నానని చెప్పారు. నా దృష్టిలో మందు సేవించడం అనేది ఒక వ్యసనం లాంటిదని అన్నారు. దానికి అలవాటు పడితే కేరీర్ నాశనం అవుతుందన్నారు. మద్యంకు అలవాటు పడి కేరీర్ నాశనం చేసుకున్న వారిని ఎంతో మందిని తాను చూశానని పేర్కొన్నారు. అందుకే ఈ విషయంలో ప్రిన్సిపుల్స్‌ను బలంగా పాటిస్తానని దేవిశ్రీ ప్రసాద్ చెప్పుకొచ్చారు.

# ఆకతాయికి దమ్కీ ఇచ్చిన అనసూయ..

## ప్యాంట్ తడిసిపోతుందా అంటూ సైగ

అందాల అనసూయ చాలా డేరింగ్ అండ్ డ్యాషింగ్ పర్సన్. యాంకర్ నుండి నటిగా మారిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు ఇండస్ట్రీలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించింది. కొందరు దర్శకులు ఆమె కోసమే కథలు రాస్తున్నారంటే అనసూయ క్రేజ్ ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోచ్చు. ఇక అనసూయ వివాదాలతో కూడా ఎక్కువగా వార్తలలో నిలుస్తూ ఉంటుంది. విజయ్ దేవరకొండ ఫ్యాన్స్‌తో ఢీ అంటే ఢీ అంటూ కొన్నాళ్ల పాటు ఫైట్ చేసింది. ఇదే కాకుండా పలు సందర్భాలలో నెటిజన్స్ తనని ట్రోల్ చేయడంపై కూడా అనసూయ ఫైర్ అయింది. వారికి గట్టిగా బుద్ధి చెప్పింది.



# ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు

## ఇప్పుడేమో నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం ధర్నాలు

## ఉద్యోగాలు, ఉపాధి పథకాలతో యువతను ఆదుకుంటున్నాం

## డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వడంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చాయని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారంప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి, ఎమ్మెల్యేలు కూనంనేని, అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల ద్వారా పథకాలు ప్రకటించారు కానీ నిధులు ఇవ్వలేదు.. స్కీములు అమలు చేయలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. గత దశాబ్ధ కాలంలో రాష్ట్రంలో గ్రూప్ 1 పోస్టుల భర్తీ జరగలేదని.. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేశామని పేర్కొన్నారు. టీ–జీపీఎస్ నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. యువతకు ఓ వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే.. మరోవైపు స్వయం ఉపాధికి ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ స్వయం ఉపాధికి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సెల్ఫ్ ఎంప÷–లాయిమెంట్ కోసమే రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు ఎక్కడా ఒకేసారి 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల రుణాలివ్వలేదన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభోత్సవ తేదీ నుంచి యువతకు రుణాలు మంజూరు చేసే వరకు పక్కాగా తేదీలు ప్రకటించామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) రోజున 5 లక్షల మంది యువతకు రుణాలిస్తామని తెలిపారు. రాష్ట్ర యువత భవిష్యత్ కోసమే రాజీవ్ యువ వికాసం స్కీమ్ అని పునరుద్ఘాటించారు.

# యువత ఉపాధికి రాజీవ్ యువ వికాసం

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ–

## నిరుద్యోగులకు రుణాలు

## సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత

## లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు– సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని సిఎం అన్నారు. నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్లా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు– సాధించినట్లు అవుతుందా?ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం అని సీఎం అన్నారు. డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్–1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు– ఉద్యోగాల కల్పనతో పాటు– స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని భట్టి అన్నారు. రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ– నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాల్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు పక్రియ ఉంటుంది.ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని నెరవేరుస్తూ వస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మరో పథకాన్ని ప్రారంభించారు. సోమవారం నాడు.. తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్కీమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రుణాలు మంజూరు చేయనుంది ప్రభుత్వం. 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లు– ఇవ్వనుంది ప్రభుత్వం. రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తే.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటు–న 4,200 మందికి లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర











## -గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉందని, ఆ రోజుల్లో దేశంలో ప్రప్రథమంగా ప్రైవేట్ గా ఫోటో కెమెరాలు కొనుగోలు చేసిన ఘనత హైదరాబాద్, త్రిపుర సంస్థానాలకే దక్కిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.సోమవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరి యంలో, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అనుబంధ సంఘమైన తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫోటో జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.వెయ్యి మాటల కన్నా ఒక్క ఫోటో ఎంతో గొప్పదన్నారు. పత్రికల్లో ఎన్నో వార్తలు ప్రచురితమైనా పాఠకుల దృష్టిని ఆకర్షించేది ఫోటోలు మాత్రమేనని జిష్ణు దేవ్ వర్మ స్పష్టం చేశారు. చరిత్రలో రికార్డుగా ఉండి పోయేది ఫోటోలే అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావంతో పత్రికలకు ఆదరణ తగ్గి పోతుందని చర్చ జరుగుతుందని, కానీ ఇది తాత్కాలికం మాత్రమేనని, భవిష్యత్తు పత్రికలకే ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టీయూడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కె.ఎన్.హరి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ రిజర్వేషన్లకై ఉద్యమిద్దాం

## బిఎంఆర్ పిఎఫ్ అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్




హైద్రాబాద్, అక్షిత ప్రతినిధి :

రానున్న స్థానిక ఎన్నికల నాటికి మైనార్టీలకు రాజకీయ రిజర్వేషన్ల కల్పించడం కోసం ప్రభుత్వం తో పాటు అన్ని రాజకీయ పార్టీలను కలిసి విజ్ఞాపన పత్రాలు అందజేయడం, న్యాయ మైన హక్కులకోసం ఉద్యమించడం ద్వారా వత్తిడి తేవడం కోసం ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని భారత్ మైనారిటీస్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్ పిలుపు నిచ్చారు అమీర్ పే ట్ లో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో మైనార్టీల సంక్షేమం ,విద్యాప్రమాణాలు పెంపు, పేదరిక నిర్మూలనకు తోడ్పాటు, రాజకీయ ప్రాధాన్యత పెంపు ,భవిష్యత్ కార్యాచరణ తదితర పలు అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు పేరుతో ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేయడం కంటే పేద మైనార్టీల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు, విద్యాలయాల్లో నాణ్యమైన బోధనకు, విద్య ప్రమాణాలు పెంచి సరైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు, అన్ని రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికల్లో మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఏప్రిల్ నుండి క్షేత్ర స్థాయి నిర్మాణం, హక్కుల సాధన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోబోతున్నట్టు వివరించారు రెండు తెలుగు రాష్ట్రాల్లో మైనార్టీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై అన్నిరంగాల్లో ఉన్న మైనార్టీ సమూహాలను కలిసి ఉమ్మడి నిర్ణయాలతో ముందుకు సాగాలని నిర్ణయం తీసుకున్న ట్టు వెల్లడించారు ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు తదుపరి సమావేశం లో కీలక కమిటీలు ఏర్పాటు చేసుకుని పటిష్ట నిర్మాణం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం పోరాడుతామని స్పష్టం చేశారు

# డాక్టరేట్ పొందిన చోటే బాబా కి ఆత్మీయ మిత్రులు సన్మానం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

అంతర్జాతీయ యూరోపియన్ యూనివర్సిటీ హానర్ బుల్ డాక్టరేట్ గ్రహీత సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చోటే బాబా కి ఖమ్మం నగరం మోమినాన్ మజీద్ ఆవరణలో మజీద్ కమిటీ గౌరవ ముఖ్య సలహాదారులు ఎండి అబ్దుల్ హకీం ఆధ్వర్యంలో చోటేబాబా కి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఆఫీస్ జకీ ఉల్లా ఎంపీజే ఖాసీం ఇస్మాయిల్ అలీం శంషుద్దీన్ జమీల్ షరీఫుద్దీన్ జావిద్ భాయ్ జానీ నూరుల్లా అడ్వకేట్ హర్షద్ కరీం సామాజిక ఉద్యమకారులు షేక్ అబ్దుల్ రహిమాన్ జంజం రఫీ అఫ్రోజ్ గౌస్ అల్ హమీద్ జాకీర్ సమీ అగ్రికల్చర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాలు భర్తీ చేయాలి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 18 మార్చి 2025

పేజీలు : 8


# లక్ష్య సాధనే అంతిమమవ్వాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సమాజంలో అత్యున్నత స్థానం సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రేరణ తరగతులకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడి చదవాలని, ఇందుకు ముందే ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలని, ఆ లక్ష్యం...మిగతా 2లో



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

వార్త 8లో



## జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు

వార్త 8లో

## విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పరిచయం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని ఎంపిపిస్ రాంసాగర్ గ్రామ పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీషు అంటే భయం తొలగించేలా విద్యార్థులకు ఇంగ్లీషు భాష పరిచయం చేస్తూ,వాక్య నిర్మాణం పలకడం ఎలా,అనే అంశాలపై విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ ను ప్రారంభించడం జరిగింది.



# 75 కేంద్రాల్లోనే సమ్మె

## 119 కేంద్రాలు వర్కింగ్ రేఖల మమత





**మిర్యాలగూడ మార్చి 17 అక్షిత ప్రతినిధి**

:మిర్యాలగూడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 119 అంగన్వాడీ కేంద్రాలు పని చేశాయని, 75 కేంద్రాల్లోనే సమ్మె జరిగిందని మిర్యాలగూడ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత సోమవారం విలఖరులకు తెలిపారు. సోమవారం పట్టణంలోని పని చేస్తున్న అంగన్వాడీ కేంద్రాలను ఆమె సందర్శించి రోజు వారి కార్యక్రమం ప్రభావితం కాకుండా పర్యవేక్షించి మాట్లాడుతూ సమ్మెలో ఉన్న కేంద్రాల గురించి ఉన్నత అధికారులకు నివేదించడం జరిగిందని ఆమె తెలిపారు. సీఐటీయూ అనుబంధ యూనియన్ మాత్రమే సమ్మె పిలుపు ఇవ్వగా ఆ యూనియన్ వారే పాల్గొన్నారని, ఎఐటీయుసి, ఐఎన్టియుసి యూనియన్ వారు పాల్గొనలేదని ఆమె తెలిపారు. సమ్మె అనంతరం ఆయా కేంద్రాలకు టిహెచ్ఆర్ రూపంలో పౌష్టికాహారం ఇంటికి వెళ్లి ఇవ్వగలమని ఆమె తెలిపారు.



## కరాటే పోటీల్లో గురుకుల బాలికల ప్రతిభ

వార్త 8లో

# మినీ స్టేడియం కోసం 5 ఎకరాల స్థలం కేటాయించండి..





## ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు పత్రం అందజేత..

### ఆకుల సతీష్...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు నాలుగు లక్షల పైచిలుకు జనాభా గల కార్పొరేషన్ పరిధిలో ఉద్యోగస్తులు వ్యాపారులు చదువుకున్నవారు దేశం మొత్తం నుంచి ఈ ప్రాంతంలో నివాసం ఉన్నారు. శని ఆదివారాలు పిల్లలు పెద్దలు.క్రీడాకారులు ఆడుకోవడానికి మరియు శారీరక వ్యాయామం కోసం ఎలాంటి ఆట స్థలం లేకపోవడం వల్ల ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిలో మినీ స్టేడియం ఏర్పాటు చేసుకోవడం కొరకు 334/186లో స్థలం కేటాయించాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది, దీనికి వారు సానుకూలంగా స్పందించారు.అదేవిధంగా సర్వేనెంబర్ 454, 323 దుండిగల్ లావణ్య పట్టా భూముల్లో అక్రమంగా గెస్ట్ హౌస్ నిర్మాణదారులపై గతంలో నామమాత్ర పు చర్యలు తీసుకున్న మళ్లీ అక్రమ నిర్మాణదారులు ప్రభుత్వ భూమి బోర్డు తొలగించడంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మరియు మూడు గెస్ట్ హౌస్ తక్షణమే చేసి 15 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోండి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేయడం మరియు 166/9, బరంపేట్ లో సరైన ఎన్ ఓ సి లేకుండానే, సర్వే నెంబర్ 166/1 చెరువు వద్ద విలువైన ప్రభుత్వము అక్రమంగా ఎలాంటి రెవెన్యూ ఎన్ఓసి లేకుండా ఆక్రమించుకోవడం, చర్యలు తీసుకోవాలని యూత్ తక్షణమే ప్రభుత్వ భూమి 5 ఎకరాలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోకుండా, నిజమైన రైతులు 166 సర్వే నెంబర్లు చిన్న చిన్న వ్యవసాయ అవసరాలకు నిర్మిస్తే కూల్చివేసి నోటీసులు ఇచ్చిన దుండిగల్ ఎంఆర్ఓ ద్వంద వైఖరి పై చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అమలేశ్వరి ,అరుణ్ రావు, ఎల్ల స్వామి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..అఖిల భారత వడ్డెర సంఘం రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు దండగల ఎల్ల స్వామి నేతృత్వంలో వడ్డెరి సంఘం కమిటీ హాల్ గురించి కలెక్టర్ కు కలిసి నిజాంపేట్ లో దాదాపు 5వేల వడ్డరి కుటుంబాలు నివసిస్తున్నాయి కావున మాకు వడ్డెర సంగం కమిటీ హాల్ లేనందున శనివారం కలెక్టర్ కు కలిసి వినతిపత్రం అందజేశారు..

# ప్రజావాణికి 4 ఫిర్యాదులు

**మిర్యాలగూడ, మార్చి 17 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు నాలుగు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఎన్నికల కోడ్ అనంతరం నిర్వహించిన రెండో ప్రజావాణి సందర్భంగా తక్కువ ఫిర్యాదులు అందాయని, వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణిలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్. గీతావాణి, ఐసీడీఎస్ ప్రాజెక్టుల ఆఫీసర్లు రేఖల మమత, ఎన్. చంద్రకళ, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరిన్, ఎంఎఓ డి. సైదానాయక్, నీటిపారుదల, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ డిఇఇలు ఎంబి బేగ్, పాపారావు, ఎండి. అహ్మదుల్లా, ఎండి.అన్వర్, ఎఇఇ మానస, విద్యుత్ సబ్ ఇంజనీర్ జి.నవీన్, ఎంఇఓ ఎల్. బాలునాయక్, మునిసిపల్ శబాజ్ లు పాల్గొన్నారు.



# లక్ష్య సాధనే అంతిమమవ్వాలి



(మొదటి పేజీ తరువాయి)

సమాజంలో అత్యున్నత స్థానం అయి ఉండాలని, దాన్ని సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థులను ప్రోత్సహించారు. పదవ తరగతి జీవితంలో అన్నింటికీ పునాది వంటిదని, అందువల్ల రానున్న పదవ తరగతి పరీక్షలను సవాల్ గా తీసుకొని రాయాలని చెప్పారు. ప్రతి గంట, ప్రతిక్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అనవసరంగా సమయాన్ని వృధా చేసుకోకుండా చదవాలన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని, అలాగే స్మార్ట్ వర్క్, హార్డ్ వర్క్ రెండింటిని చేయాలని సూచించారు. పరీక్షలను బాగా రాసి 10/10 జీపీఎ సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ ఇంచార్జ్ డిప్యూటీ డైరెక్టర్ కోటేశ్వరరావు, ట్రైనర్లు ఈ ప్రేరణ తరగతుల కార్యక్రమానికి హాజరయ్యారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు...

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఇందిరానగర్ లోని "మస్జీద్-ఈ-హజా దిలవర్ షా బేగం" మస్జీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రహీం భాయ్, షఫి భాయ్, అజ్జు భాయ్, సయ్యద్ నయీమ్, అఫ్జల్, ఖాసీం, మహముద్, సత్తార్, సలీం, ఇక్బాల్, ఫరీద్, యూసుఫ్, నదీమ్, అహ్మద్, ఖలీల్, ముస్లిం సోదరుల తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సస్పెన్షన్ చేయడం అంటే ప్రజా సమస్యలను ఖునీ చేయడమే

## బిషప్ దుర్గం ప్రభాకర్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



సోమవారం సూర్యాపేట పట్టణ కేంద్రం లోని శాంతినగర్ నందు బేతెస్థ చర్చ్ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ బి. ఆర్.యస్.పార్టీ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో అమలు చేయని హామీలు అబద్ధాలుగా ఉన్నాయంటూ తెలంగాణా స్వరాష్ట్ర ఉద్యమనాయకులు, ప్రజా సమస్యలు తన ఊపిరిగా భావిస్తూన్నా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలకు ఇస్తామన్నా హామీలు ఎక్కడ అనీ మాట్లాడితే దళిత స్పీకర్,నుఅవమానించాడంటూ అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడం కాంగ్రెస్ కుట్రపూరిత చర్య అనీ,సస్పెన్షన్ చేయడం అంటే ప్రజా సమస్యలను ఖునీ చేయడమే అనీ, జగదీష్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండింస్తూన్నామని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవ పాస్టర్స్ కు పది వేల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ అబద్దాలు చెప్పి ఓట్లు దండుకొని మోసం చేసిందనీ, మొన్న కులఘుణంకనలో కూడా క్రైస్తవుల ఊసు లేకుండా రాష్ట్ర క్రైస్తవ ప్రజలను మోసం చేశారని,చిత్త శుద్ధి ఉంటే ఈ బడ్జెట్ లోనే ముప్పై వేలకోట్లు క్రైస్తవ సంక్షేమానికి కేటాయించాలని, వెంటనే హైదరాబాద్ లో క్రైస్తవ భవనం పనులు ప్రారంభం చేయాలనీ, క్రైస్తవుల పట్ల చర్చి లపై దాడులను అరికట్టడంలో మత స్వేచ్ఛను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందననీ రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ నాయకులు చింత మనిషే,బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, సి. హెచ్. కిరణ్ కుమార్, పి. సామెల్, యల్క ప్రభాకర్, బోద లూకా, పి. వి. బోయాజ్, యాకోబు, రూబెన్ తదితరులు పాల్గొన్నారు

# ఆశాలకు రూ.18,000/-లు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి

### – అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగ భద్రత కల్పించాలి (సిఐటియు) డిమాండ్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18000/- ఫిక్స్ వెతనం నిర్ణయించాలని అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కి సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహించిన స్పందించలేదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను 18000 లకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పారితోషం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, ఆశలకు పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని, డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ కు ప్రమాద బీమా పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రసూతి సెలవులు పైన సర్కులర్ ను వెంటనే జారీ చేయాలని హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి ఆశాలకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు రామావత్ కవిత, డి సునీత, తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కోరె లలిత, శిర్ర మమత, మండల ఉపాధ్యక్షురాలు ఏ కవిత, సునీత,యాదమ్మ, రజిత, పద్మ,అరుణ, భాగ్యమ్మ, ఇందిరా, అండాలు, అంజమ్మ, సైదమ్మ, పద్మ, నాగమణి, విజయలక్ష్మి, యశోద, రేణుక, కౌసల్య, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్యవైశ్యుల కమిటీలో మండల వాసులకు చోటు

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం ఆర్యవైశ్యుల అభివృద్ధికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ కృషి చేస్తుందని ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం చింతలపాలెం ఆర్యవైశ్య మండల అధ్యక్షులు కట్టమూరి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్య వైశ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. అనంతరం చింతలపాలెం మండల ఆర్య వైశ్యులకు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘంలో జిల్లా ఉపాధ్యక్షులు జల్లా జనార్దర్, గరినే నాగేశ్వర్ రావు, సహాయ కార్యదర్శి గా కేస నాగ సాగర్ లకు జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు నియామక పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాగన్న, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





# దంపతులకు కన్నీటి వీడ్కోలు

### –శోక సముద్రమైన ఎల్లారెడ్డి పేట

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**



ఆర్థిక సమస్యలతో అర్థాంతరంగా తనువులు చాలించిన తొగుట మండలం, ఎల్లారెడ్డి పేటకు చెందిన కెమ్మసారం నాగరాజు, భాగ్య ల అంత్యక్రియలు ఎల్లారెడ్డిపేట లో కుటుంబకుల, గ్రామస్తుల కన్నీటి పర్యంతం మధ్య ముగిసాయి... ఆర్థిక సమస్యలు తాళలేక ఆదివారం భార్య, భర్తలు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే..భార్యభర్తల అకాల మరణంతో నలుగురు పిల్లలు మీనాక్షి (9), మహేష్ (7), లక్కీ (5), శ్రవణ్ (4)లు ఆనాథలు అయిన విషయం తెలియడంతో పెద్ద ఎత్తున అంత్యక్రియలకు హాజరయ్యారు..చిన్న కుమారుడు కేమ్మసారం శ్రవణ్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించడం తో చిట్టి చేతులకు చిన్న తనంలోనే ఎంత కష్టమొచ్చే అని చూపరులు కంటతడి పెట్టారు.. తల్లితండ్రుల మరణంతో చిన్నారులు గూడు చెదిరిన పక్షుల్లా విలపిస్తుంటే.. చూపరులు శోక సముద్రం లో మునిగిపోయారు...వారి అకాల మరణం తో చలించిన సొసైటీ చైర్మన్ కే హరికృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి లు పాడే మోసి నివాళి అర్పించారు.. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారి సహకారం తో వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు...తల్లి తండ్రులు కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను ఆదుకోవాలని ప్రభుత్వం తో పాటు మనసున్న మహారాజులను కోరుతున్నారు.. భార్య భర్తల బలవన్మరణం తో ఎల్లారెడ్డి పేటలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి.

# జాతీయ స్థాయి కరాటే పోటీలో ఆకునూరు విద్యార్థు ల ప్రతిభ.

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

మేడ్చల్ జిల్లా కేంద్రంలో యూనివర్సల్ 369 కరాటే ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన కరాటే పోర్టులలో, చేర్యాల మండలంలోని ఆకునూరు పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థు లు పాల్గొని, విశేష ప్రతిభ కనబరిచి 18 గోల్డ్ మెడల్ 6 సిల్వర్ మెడల్ 8 బ్రాంజ్ మెడల్స్ లను సాధించారని రాష్ట్ర కరాటే అధ్యక్షులు సెన్సాయి డాక్టర్ ఎంఎస్ పాషా ఒక ప్రకటన లో తెలిపారు. గెలుపొందిన విజేతలకు టోర్నమెంట్ ఆర్గనైజర్ గడ్డం సాయికుమార్ మెడల్స్ మరియు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ పోటీలలో దాదాపు 600 మంది క్రీడాకారులు కటా, కుమితే, వెపన్స్ అంశాలలో పోటీ పడగా ఆకునూరు విద్యార్థులు ప్రత్యేక పతీభ కనబరిచి పలువురి ప్రశంసాలను పొందారు. ఈ సందర్భంగా సెన్సాయి డాక్టర్ ఎంఎస్ పాషా ను “జీవిత సాఫల్య పురస్కారం” తో ఘనంగా సన్మానించడం జరిగింది.



# ప్రజావాణి ధరఖాస్తులు త్వరిగతిన సర్రైన రీతిలో పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ప్రజవాణి ధరఖాస్తులు సరైన రీతిలో అర్జీదారులకు సమధానమిస్తూ పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు 70-80 కిలోమీటర్ల నుండి వారి సమస్యలు చెప్పటానికి ప్రజావాణి కి వస్తున్నారు కాబట్టి ప్రతి ఆర్జిని పరిశీలించి ఖచ్చితమైన సమాధానం తెలుపుతూ వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి కి వచ్చేటపుడు అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న దరఖాస్తుల స్థితి ఎంతో తెలుపుతూ అబ్ స్ట్రాక్ట్ తీసుకొని రావాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి బాపూలే భవనం లో నిర్వహించే ప్రజావాణి ధరఖాస్తులు జిల్లాలో 36 ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని శాఖల వారీగా చదివి వినిపించారు. పెండింగ్ లో ఉన్న 36 రాష్ట్ర స్థాయి ప్రజావాణి ధరఖాస్తులు , అలాగే 630 జిల్లా స్థాయి ప్రజావాణి ధరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజా సమస్యలు తీర్చాలనిసూచించారు.కలెక్టరేట్ సిబ్బంది అందరు పేస్రికగ్నుయిజేషన్(బయోమెట్రిక్) ద్వారా తప్పనిసరిగా ప్రతిరోజు ఉదయం 10:30 లోపు అలాగే సాయంత్రం 5:00 తర్వాత ప్రతిఒక్కరు హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు.ఆర్థిక సంవత్సరం చివరిలో ఉన్నందున అధికారులు తమ శాఖకిసంబందించినకార్యాలయాల మున్సిపాల్టీ, గ్రామ పంచాయతీలకి ప్రాపర్టీ టాక్స్ చెల్లించాలని, అలాగే వివిధ శాఖల కార్యాలయాలకి సంబందించిన బడ్జెట్ వివరాలని ట్రెజరి లో మార్చి 19 లోపు సమర్పించాలని సూచించారు.మార్చి 21 నుండి పదవతరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున స్క్వాడ్ గా పంచాయతీ రాజ్, రెవిన్యూ శాఖ అధికారులకి విధులు కేటాయించటం జరుగుతుందని అందరు విధులు తప్పకుండా నిర్వహించాలని అన్నారు. నేడు నిర్వహించిన ప్రజావాణిలో రెవిన్యూ శాఖకి 34 ధరఖాస్తులు , డి ఆర్ డి ఏ కి 5 ధరఖాస్తులు, ఇరిగేషన్ కి 5,వ్యవసాయ శాఖ 3,మున్సిపాల్టీ 3 ధరఖాస్తులు మొత్తం 62 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించాటానికి సంబంధిత అధికారులకి పంపటం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్ డిఏ పిడి వివి అప్పారావు, డి యమ్ హెచ్ ఓ కోటాచలం, డి ఈ ఓ అశోక్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీదర్ రెడ్డి,డి టి డి ఓ శంకర్, సి పి ఓ కిషన్,ఎస్ సి వెల్ఫేర్ అధికారి లత, మైనార్టీ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు

# బదిలీపై వచ్చిన ఎమ్మార్వో ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

సోమవారం మండల కేంద్రంలోని మండల రెవెన్యూ అధికారి దివ్య మేడంని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొమరవెల్లి మండల జెడ్పిటిసి సిలువేరు సిద్ధప్ప,వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి,టిఆర్ఎస్ నాయకులు తలారి కిషన్, మాజీ సర్పంచులు పడిగన్న గారి మల్లేశం, ఈగ యాదగిరి, రమేష్,వంశీ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ జంగిటి కమలాకర్ కు ఘన సన్మానం



**చేర్యాల (మద్దూరు), అక్షిత ప్రతినిధి:**

బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగిటి కమలాకర్ కు ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందిన శుభ సందర్భంగా, సోమవారం సిద్దిపేట జిల్లా మద్దూరు, దుల్మిట ఉమ్మడి మండలాలలోని బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జంగిటి కమలాకర్ ను ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముస్తఫా ముత్తు, గూడ రవీందర్ రెడ్డి, పోతుగంటి రవీందర్ గౌడ్, పాకాల కిరణ్ కుమార్, మరియు రాకేష్, రమేష్, గౌరేష్, పాల్గొన్నారు.

# కౌన్సిల్ ఆవరణలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీల వినూత్న నిరసన

### -మిర్చి దండలు వేసుకొని నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు

### -హాజరైన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మిర్చి రైతుల సమస్యలు పరిష్కరించాలని 25వేల గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు.ధర వచ్చే వరకు రైతులు మిర్చి నిల్వ చేసే పరిస్థితి లేదు.గత సీజన్లో ఫిబ్రవరి నుంచి ధర తక్కువ కావడంతో రైతులు కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వ ఉంచారు.తెలంగాణ రాష్టం లో గత సీజన్లో 4 లక్షల ఎకరాల విస్తీర్ణంలో మిర్చి సాగు అయింది.ధర లేక ఈ సీజన్లో 2లక్షల 40 వేల ఎకరాల విస్తీర్ణం తగ్గిపోయింది అని ఆందోళన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి నాఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి మద్దతు ధర క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ మిర్చి పంటలు విదేశీ ఎగుమతికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు.తెలంగాణ మిర్చి పంటను సుగంధ ద్రవ్యాల బోర్డు నుంచి ఆహార పంటల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు.ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూధనాచారి ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ కె నవీన్ కుమార్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ మహమ్మద్ అలీ ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి పాల్గొన్నారు.



# సంతానం లేనివారు బాధపడాల్సిన అవసరం లేదు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సంతానం లేని తో బాధపడుతున్న వారు ఇక బాధపడాల్సిన అవసరం లేదు... ఇక నుంచి లోటస్ ఆస్పత్రిలో ఐవీఎఫ్ సేవలు అందించనున్నారు.



అని డాక్టర్ కాత్య అన్నారు. గతంలో ఈ ఐవీఎఫ్ సెంటర్ను ఏర్పాటు చేశామని నూతన టెక్నాలజీ అందుబాటులోకి రాలేదు. అందువలన ప్రజలకు అత్యధిక వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో లాప్రోస్కోపిక్ అండ్ ఇన్ ఫెర్టిలిటీ సెంటర్ ను లోటస్ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొచ్చాం అని అన్నారు.డాక్టర్ సప్న సెంటర్ను ఉద్దేశించి మాట్లాడుతూ జనగామ జిల్లా మహిళలకు సంతానం లేదు అనే బాధ లేకుండా తల్లి ప్రేమను అందించాలని ఉద్దేశంతో మేము ముందు అడుగు వేశామని అందరికీ అందుబాటులో ఉంటుందని ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగమూర్తి, రజని తదితరులు డాక్టర్లు పాల్గోన్నారు.

# ప్రేమ్ నగర్ 'ఏ' బ్లాక్ లో ఉచిత వైద్య శిబిరం..

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ చాంద్ పాషా



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలో "నిర్మాణ్ ఆర్గనైజేషన్" సౌజన్యంతో డాక్టర్ బి రాజేష్ ఆధ్వర్యంలో ప్రేమ్ నగర్ 'ఏ' బ్లాక్ లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్, వారి బృందం మాట్లాడుతూ కాలనీలో ఉన్న ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, థైరాయిడ్, బ్లడ్ టెస్ట్ లు చెక్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. చాంద్ పాషా మాట్లాడుతూ కాలనీలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఇందులో కాలనీ ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని వారి ఆరోగ్య సమస్యలు డాక్టర్లకు తెలిపి వారు సూచించిన మేరకు మందులు వాడాలని తెలిపారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ, ఆరోగ్య నియమాలు పాటిస్తూ వ్యాయామాలు చేయాలనీ సూచించారు. క్యాంపు నిర్వహించిన డాక్టర్ రాజేష్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, డాక్టర్ నారాయణ, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ గాయత్రి, డాక్టర్ పూర్ణిమ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జలీల్, జహీర్ బృందానికి చాంద్ పాషా ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నిజాంపేట్ అక్షిత న్యూస్:**

నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన హట్కరి శంకర్ రావు గారి కుమారుడు సంజయ్ గారి వివాహం ఎన్ కన్వెన్షన్ హాల్లో జరగింది. ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారులిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారులి వారితోపాటు మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఉపసర్పంచ్ రామచంద్ర రావు పటేల్, తదితరులు ఉన్నారు.

# సిసి రోడ్ల పనులను ప్రారంభించిన షేక్ కమల్



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం కాశ గుడిసెల గ్రామంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి సహకారంతో సిసి రోడ్లు సాంక్షన్ అయినందున, సోమవారం కాశ గుడిసెల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ కమల్ ఆధ్వర్యంలో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ షేక్ సమీర్ ,రాంపూర్ మాజీ సర్పంచ్ దినేష్ తివారి, బిఆర్ఎస్ నాయకులు షేక్ ఇమామ్, సుభాన్, జమీర్,ఎస్.కె కమల్, నజీర, మరియు మంతపురి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలనీ ప్రజావాణిలో పిర్యాదు




**, శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఆదర్శనగర్, శేరిలింగంపల్లి, ప్లాట్ నెం. 53, స. నెం. 58/1 లో మిరియాల ప్రీతం నిర్మించిన అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని 'ప్రజావాణి'లో జోనల్ కమీషనర్ కు ఫిర్యాదు చేసిన 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి. స్టేటస్కోలో నిర్మాణం చేస్తున్న సందర్భంలో కంటెంప్ట్ కూడా ఫైల్ చేసినా బిల్డర్ బాజాప్తా నిర్మాణం చేశాడని కసిరెడ్డి భాస్కరరెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సెల్లార్ తో పాటు అనేక అక్రమ ఫ్లోర్లు నిర్మించడంతో పాటు 53 గజాలు అదనంగా కబ్జా చేశాడనే విషయం టౌన్ ప్లానింగ్ దర్యాప్తులో తేలిందని వెంటనే చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' డిమాండ్ చేసిందన్నారు. హెూటల్ పేరు పెట్టి హెూటల్ నడుపడం లేదని, కోర్టు కేసు దృష్ట్యా అలా నడుపుతున్నట్టు ఫేక్ హెూటల్ సృష్టించాడని 'జనం కోసం' జోనల్ కమీషనర్ కు ఇచ్చిన ఫిర్యాదు పేర్కొన్నారు. వెంటనే ఈ అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేయాలని 'జనం కోసం' జోనల్ కమీషనర్ ను డిమాండ్ చేసిందన్నారు.

# పుట్ట మల్లేశంను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్





**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

ఈరోజు తపాస్ పల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా ప్రియతమ నాయకులలు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సాంక్షన్ చేసిన సి సి రోడ్లను కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, మరియు ఉపాధ్యక్షులు కాయిత శ్రీనాథ్ రెడ్డి, మండల నాయకులు ప్రభాకర్,బుడిగె అనిల్,తపాస్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది, తదనంతరం ఇటీవల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్ట మల్లేశం మాతృమూర్తి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని గ్రామంలో సిసి రోడ్లకు సహకరించిన ప్రియతమ నాయకుడు ప్రతాప్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే గ్రామంలోఅసంపూర్తిగా ఉన్నగ్రామపంచాయతీ భవనాన్ని,ప్రయాణ ప్రాంగణాన్ని,విద్యుద్దీకరణకు కావలసిన లైన్ గతంలో కాంగ్రెస్ పార్టీ బహుమతిగా ఇచ్చిన వాటర్ ఫిల్టర్ ను తిరిగి రిపేర్ చేయించవలసిందిగా కోరడం జరిగింది. ఇ%శీ%దుకు మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ స్పందిస్తూ ఇట్టి విషయాలను మన ప్రియతమ నాయకుడు ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే సాంక్షన్ అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇందుకు గాను గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# కన్నెగంటి వెంకటయ్యచే కవితా సంపుటి భుజం మీద భూమి పుస్తకం ఆవిష్కరణ

## -పుస్తకం ఆవిష్కరించిన డీఈవో సోమశేఖర్ శర్మ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రముఖకవి వాగ్గేయకారుడు కన్నెగంటి వెంకటయ్య చే కవితా సంపుటి భుజం మీద భూమి పుస్తకాన్ని ఖమ్మం జిల్లా విద్యాశాఖ



అధికారి సోమశేఖర్ శర్మ చే న్యూవిజన్ కాలేజ్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులు జాషువా సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు మువ్వ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ సాహిత్యం విమర్శకులు గా గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ కన్నెగంటి భుజం మీద భూమి పుస్తకం లోని అంశాలు, హృదయంలో దాగి ఉన్న భావాన్ని సాహిత్యాన్ని చాలా చక్కగా అర్ధవంతంగా సభికులకు అర్థమయ్యే విధంగా కవిలో దాగి ఉన్న దళిత సాహిత్యాన్ని వామపక్ష భావజాలాన్ని సాహిత్య స్వరూపాన్ని కళ్లకు కట్టే విధంగా ఆధ్యాంతం సభికులకు ఆనందింపజేసే విధంగా పాటల ద్వారా మాటల ద్వారా రంజింపజేశారు. అదేవిధంగా కవి



ఐనాల సైదులు భుజం మీద భూమి పుస్తకాన్ని సూక్ష్మంగా కవిలో దాగి ఉన్న సాహిత్యాన్ని నేటితరం యువతీ యువకులకు సాహిత్య ప్రేమికులకు అర్థం పట్టే విధంగా చాలా చక్కగా వివరించడం జరిగింది. ఈ పుస్తకాన్ని కన్నెగంటి వెంకటయ్య జన్మస్థలం అయినా లాలాపురం ప్రముఖ సిపిఎం జిల్లా నాయకులు సంక్రాతి మధుసూదన్ రావు కి అంకితం ఇవ్వడం జరిగింది. ఈ పుస్తకాన్ని వారి కుమారుడు సంక్రాంతి రవికుమార్ కి అందజేయడం జరిగింది. సభాధ్యక్షులు మువ్వ శ్రీనివాసరావు మాట్లాడుతూ

ఇప్పటివరకు గాయకుడిగా గేయ రచయితగా కవిగా ఉన్న కన్నెగంటి నేటి నుండి బుక్కు రూపంలో బుక్ అయిపోయాడు అని చమత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లాలాపురం గ్రామం నుండి తన చిన్ననాటి స్నేహితులు హాజరవడం జరిగింది. అదేవిధంగా గాయకుడు కవి వాగ్గేయకారుడు గజల్స్ రచయిత అయిన కన్నెగంటి వెంకటయ్య మాట్లాడుతూ నేను చదువుకునే రోజులలో ప్రధానంగా బువ్వ కొరకు నేను స్కూల్ కి వెళ్లడం జరిగింది. ఇక్కడ నుండి నా ప్రయాణం ఉస్మానియా యూనివర్సిటీ వరకు వెళ్లి నేడు అప్పల నరసింహాపురం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్ననంటే దానికి కారణం నా తల్లిదండ్రులు. వారు నా చదువు విషయంలో ఎన్నో త్యాగాలు చేయడం జరిగింది. అందులో నా తమ్ముడు శ్రీను సగభాగమై అటు కుటుంబానికి ఇటు నాకు కొండంత అండై నా ఎదుగుదలకు వారు తోడ్పాటు అందించడం జరిగింది. అదేవిధంగా నా అర్ధాంగి అరుణ కుమారి అటు కుటుంబాన్ని పిల్లల్ని నన్ను నా సాహిత్యంలో సగభాగమైంది. నేను చదువుకునే సమయంలో మా ఊరిలో అదేవిధంగా సమాజంలో ఉన్న కుల వివక్ష నన్ను కృంగదీసింది. అయినప్పటికీ చదివే అన్నిటికీ పరిష్కారం మార్గంగా భావించి నా స్నేహితులు (లాలాపురం)సహకారంతోనే నేను ముందడుగు వేస్తూ ఆ మార్గంలో ఆ రోజుల్లో సమాజాన్ని పట్టిపీడిస్తున్న సారా వలన అనేకమంది జీవితాలు నా కళ్ళముందే కనుమరిగాయి. ఆ సందర్భంలో నేను రాసిన ఆక్కో సారాయి చుక్క పాటతో నేను ఈ ప్రపంచానికి పరిచయం అవ్వడం జరిగింది. అక్కడ నుండి నా ప్రయాణం సినారె రాసిన గజల్స్ ద్వారా నేను పనిచేసిన అశ్వరావుపేట మరియు ముదిగొండ చెరువు మాదారం జిల్లా పరిషత్ హైస్కూల్ లలో సాహిత్య%శీ% మీద ప్రేమతో పిల్లలచే అనేక రచనలు వారిచేత వ్రాయించడం జరిగింది. వారు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో అనేక బహుమతులు పొందడం జరిగింది. వారిని సాహిత్యంలో నాకంటే ఎక్కువగా తయారు చేయడంలో నేను కృత నిశ్చయైనాను. నన్ను సన్మార్గంలో నడిపించిన సంక్రాంతి మధుసూదన్ రావు కి అంకితం ఇవ్వడం నాకు చాలా గర్వంగా ఉంది. అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి తెలంగాణ గవర్నమెంట్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి లాలాపురం సిపిఎం పార్టీ నాయకులు చింత నిప్పు చలపతిరావు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ఖమ్మం జిల్లా తెలుగు సాహిత్యతెలుగు రచయితలు కొమ్మవరపు గద్దపాటి శ్రీనివాసరావు శేషగిరి పోత గాని ,దేవయ్య,సునంద అరుణకుమారి కొండ్రుబ్రహ్మం సంక్రాంతి చంద్రశేఖర్ రవికుమార్ ఉత్తంకుమార్ రమేష్ మాజీ సర్పంచి సంక్రాంతి చంద్రశేఖర్ చింత నిప్పు కృష్ణారావు రామారావు జానీ పాషా దామోదర్ గట్టి గుండె వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రాంగణంలో శిక్షణలకు దరఖాస్తుల గడువుఈ నెల 31 వరకు పొడిగింపు

## -జిల్లా మహిళా ప్రాంగణం అధికారిణి వేల్పుల విజేత

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణం నందు నిరుపేద కుటుంబాలకు చెందిన యువతకు పలు రంగాలలో సమర్ధవంతంగా శిక్షణను అందించాలని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇందులో భాగంగా 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళలకు ఉచిత భోజన మరియు వసతి సదుపాయాలతో పలు తెలుపబడిన కోర్స్ నందు శిక్షణ తరగతులు ప్రారంభించ బడుతున్నాయని గత ప్రకటనలు తెలుపటం జరిగింది. మహిళల నుండి ఆదరణ ఎక్కువగా ఉండడం వలన అప్లికేషన్స్ గడువు తేదీని ది. 31.03.2025 నాటికి పొడిగించడం జరిగింది. ప్రారంభంకానున్న శిక్షణలు మరియు అర్హతల వివరములు

1.టైలరింగ్ - 2 నెలలు - 8వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన.

2. కంప్యూటర్ -2 నెలలు-10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన

3. కంప్యూటర్ ( టాలీ అకౌంటింగ్ - డిగ్రీ / పీజీడీసిఏ - 2 నెలలు

4. స్పోకెస్ ఇంగ్లీష్ -2 నెలలు -10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన

5. మహిళా కార్ డ్రైవింగ్ -2 నెలలు -10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన.

6.మహిళా ఆటో డ్రైవింగ్-2 నెలలు. 10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన.

7. బ్యూటీషియన్-2 నెలలు-10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన.మగ్గం వర్స్-2 నెలలు -10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన.కావున పైన తెలిపిన శిక్షణలు పొందుటకు ఆసక్తిగల మహిళలు వెంటనే జిల్లా మహిళా ప్రాంగణం ఖమ్మం నందు ది. 31.03.2025 లోపు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా జిల్లా మహిళా ప్రాంగణం అధికారిణి వేల్పుల. విజేత తెలియజేసినారు. ఇట్టి ధరఖాస్తులు చేసుకునేవారు వారి యొక్క ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ మరియు విద్యార్హత సర్టిఫికెట్ కాపీలను వారి యొక్క ధరఖాస్తులకు జతపరచవలెను. ఇతర వివిరాలకు నేరుగా జిల్లా మహిళా ప్రాంగణం, ఖమ్మం ఆఫీస్ నందు సంద్రించగలరు.



# పరీక్షలకు విద్యార్థులు బాగా ప్రిపేర్ కావాలి...!

ఆందోళన కు గురి కావద్దు...!!

ఫలితాల్లో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు మండల, జిల్లా స్థాయిలో బహుమానం...!!!

పరీక్ష లు అయిపోయే వరకు ప్రధానోపాధ్యాయులు, టీచర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి...!!!!

జూమ్ మీటింగ్ ద్వారా.. పదవ తరగతి పరీక్ష లు రాసే అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!





జనగామ, అక్షిత ప్రతినిధి:

మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్ష లు జరగనున్న నేపథ్యంలో.... సోమవారం కలెక్టరెట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా లో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ మీటింగ్ ద్వారా...ఉపాధ్యాయులు... పరీక్షా సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి... ఏ ఏ అంశాల లో విద్యార్థులను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు.. ప్రతి విద్యార్థి హాజరయ్యేలాగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. పరీక్షలు అంటే భయం లేకుండా విద్యార్థులు అన్ని పరీక్షలను రాసే విధంగా చూసుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యం పైన కూడా తగిన శ్రద్ధ వహించాలని తగినంత వ్యాయామం, మంచి పోషకాహారం, నిద్ర కూడా తగినంత ఉండేవిధంగా జాగ్రత్త పడాలని సూచించారు. పరీక్షలకు వెళ్లబోయే చివరి వారం రోజులలో కొత్త విషయాలు చదవకుండా... చదివిన విషయాలని మళ్ళీ మళ్ళీ పునఃశ్చరణ చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి పరీక్ష కు హాజరు అయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్ లు,పేరెంట్స్ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతీ మండలం నుండి టాప్ స్కోర్ సాధించిన విద్యార్థి కి అలాగే...జిల్లా టాపర్ కు సైకిల్ ను బహుమానం గా ఇస్తామన్నారు. అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రివార్డులు , బహుమానాలు ఉంటాయని తెలియజేశారు. 100% సాధించిన పాఠశాలలకు కూడా ప్రత్యేక అవార్డులు ప్రకటిస్తామని కలెక్టర్ సూచించారు.ఈ మీటింగ్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,డి ఈ ఓ రమేష్, రవికుమార్, జి సి డి ఓ గౌస్య బేగం తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



- అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్

రామన్నపేట అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేడి యాదయ్య అకాల మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కునూరు సాయి కుమార్ గౌడ్ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారు మృతుడి కుటుంబానికి ధైర్యం చెప్పి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.వీరి వెంట కునూరు గోపాల్, జి ఎస్ యాదవ్, భోగ సహదేవ్, అంతటి మల్లేష్, కోనూరు రాజు, బిఎన్ యాదవ్, బద్దుల మహేష్,జెల్ల శీను, రత్నం నరసింహ, మేడి సాయిబాబా, మేడి కృష్ణ, రాంబాబు, మేడి హరి పాల్గొన్నారు.

# ముస్లింల ప్రేమ అభిమానం ఆప్యాయతలు నన్ను ఈ స్థానంలో నిలబెట్టాయి

-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ముస్లింల ప్రేమ అభిమానం ఆప్యాయతలే ఈ స్థానంలో నిలబెట్టాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం తనను కలిసిన ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ ముస్లిం మైనార్టీలను ఉద్దేశించి తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ముస్లింలు తనను ప్రేమ అభిమానం ఆప్యాయతలు ఏ విధంగా పంచారో శీనన్న గూడా అదేవిధంగా వారి కష్టాలలో అవసరాలలో పిలిచే పలికే వ్యక్తిగా గతంలో ఎలా ఉన్నాను అలాగే ఉంటానని పేర్కొన్నారు. ఖమ్మంలో రూరల్ మండలంలో ఏదులాపురం మున్సిపాలిటీలో ముస్లింలు చెప్పిన సమస్యలను త్వరిత గతీతంగా రెవెన్యూ శాఖ నాదే కాబట్టి పరిష్కరిస్తానని హామీలు ఇచ్చారు. మసీదు షాదీ ఖానా విషయాలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ఏదో ఒక రోజు వచ్చి ఇఫ్తార్ విందు ఏర్పాటుపై మాట్లాడుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎదులాపురం మున్సిపాలిటీ ఖమ్మం రూరల్ మండలం జేఏసి నాయకులు సయ్యద్ సాదిక్ అలీ మహమ్మద్ గౌస్ పాషా మహమ్మద్ హుస్సేన్ షేక్ నజిరుద్దీన్ మొయిన్ హసన్ యాసీన్ జబ్బార్ ఆరిఫ్ రషీద్ ఖలీల్ జానీ జావేద్ జాఫర్ యాసిన్ నవాబ్ %శ్రీ%షరీఫ్ రఫీ జానీ ఖాన్ మౌలాలి మిర్జావలి యూసుఫ్ మస్తాన్ ఖాదర్ అబూబకర్ మదార్ మహబూబ్ సాహెబ్ బాజీ లు ఎదులాపురం మున్సిపాలిటీ ఖమ్మం రూరల్ మండలంలోని ముస్లిం మైనార్టీ సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు.



# ప్రభు ఎలక్ట్రానిక్స్ షాప్ ప్రారంభించిన కర్నాటి భాను ప్రసాద్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

నేలకొండపల్లి మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు వెనుక సీనియర్ టెక్నీషియన్ చెన్నబోయిన మల్లయ్య ఆధ్వర్యంలో ప్రభు ఎలక్ట్రానిక్స్ ని సిపిఐ పార్టీ నేలకొండపల్లి మండల కార్యదర్శి



కర్నాటి భాను ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులు మల్లయ్య మాట్లాడుతూ టేప్ రికార్డు సౌండ్ సిస్టం కు సంబంధించి అన్ని రకాల స్పేర్ పార్ట్స్ లభించునని డెక్కులు తయారు అన్ని రకాల సర్వీస్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కనకబండి సీతారాములు సైదులు గౌతమ్ జర్నలిస్టు రోశయ్య ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన మేడి హరికృష్ణ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

విద్యార్థులు ఏకాగ్రతతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. త్వరలో జరగనున్న పది పరీక్షకు హాజరుకానున్న చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆసరా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రోజు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వెంకట్ రెడ్డి తో కలిసి విద్యార్థులకు అందజేసి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పదవ తరగతిలో సాధించే మార్కులు భవిష్యత్తుకు ఎంతో కీలకమని విద్యార్థులు నిరంతరం కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు డి.స్వామి,ఎ.నాగయ్య,ఎస్ కె.లతీఫ్,యస్. సైదులు పి.కృష్ణమూర్తి శివసాయి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు హైదరాబాద్ లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు . ఈ పోటీలలో గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పందిరి సహస్ర లక్ష్మి, మహమ్మద్ ముబాసిర్ అలీ స్టాండ్ బై విభాగంలో పోకల ప్రీతిజెస్సీ ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు మార్చి 28, 29, 30 న ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో బిలాయి జిల్లా లో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు . ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పోల గోవర్ధన్ , వ్యాయామ ఉపాధ్యాయుడు గంగపురం రాము ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# కరాటే పోటీల్లో గురుకుల బాలికల ప్రతిభ

### అమరావతి కప్ పోటీల్లో మెడల్స్

### విజేతలను అభినందించిన ప్రిన్సిపాల్

నడిగూడెం,అక్షిత న్యూస్ :

విజయవాడలో వైఎంకే అకాడమి ఆధ్వర్యం లో నిర్వహించిన అమరావతి కప్ కరాటే నేషనల్ ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీల్లో నడిగూడెం గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి సోమవారం తెలిపారు. పాఠశాలకు చెందిన అమరబోయిన అశ్విత కటా వి భాగంలో సిల్వర్ మెడల్,మర్రి మీశ్రిత, తాళ్ళ పాక బ్లెస్సి,కటా విభాగంలో గోల్డ్ మెడల్,పాలడుగు లక్ష్మి చరణ్య కటా విభాగం లో సిల్వర్ మెడల్, సాధించినట్లు తెలిపారు ఈ సందర్భంగా విజేతలను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సునీత, ఉపాధ్యాయులు అభినందించారు . మరిన్ని విజయాలు సాధించాలని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. శిక్షణలో నైపుణ్యాలను శిక్షణతోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాలు భర్తీ చేయాలి

### మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ



**- శాలిగౌరారం, మార్చి 17 అక్షిత న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు.శాలిగౌరారం మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ ఆద్వర్యంలో గత 5 రోజులుగా జరుగుతున్న నిరాహార దీక్షలకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షులు గోవిందు నరేష్ మాదిగ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ జరిగితే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు.ఎస్సీ రిజర్వుడు కేటగిరిలోని ఉద్యోగాలన్ని ఏక పక్షంగా మాలలకే చెందే అవకాశం ఉందని అన్నారు. ముప్పై ఏళ్ల పోరాటంలో ఉన్న న్యాయాన్ని సుప్రీం కోర్టు గుర్తించి తీర్పు చెప్పిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మాదిగలకు తగిన న్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.విద్యా ఉద్యోగ రంగాల్లో న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా ముప్పై ఏళ్లుగా శాంతియుతంగా నడుస్తున్న పోరాటం ఒక్క ఎమ్మార్పీఎస్ మాత్రమే అని ,ప్రస్తుతం ఈ పోరాటం విజయానికి చేరువైందని అన్నారు మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం లేదని అన్నారు. కనుక ఎస్సీ వర్గీకరణ ఫలితం మంద కృష్ణ మాదిగకే చెందుతుందని అన్నారు. కేవలం మాదిగల కోసమే కాకుండా అన్ని ఎస్సీ కులాలకు న్యాయం జరిగాలనే వర్గీకరణ పోరాటం జరిగిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు తమ ఉద్యమ ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ కారుపాటి అంబేద్కర్, బట్ట శ్రీను,బట్ట సైదులు, మొలుగూరి సోమయ్య, అయిలపాక శ్రీను,మామిడి రమేష్, గద్దపాటి అరవింద్, పెద్యాల వెంకన్న, బట్ట తిరుమలేష్,వేముల సోమయ్య, బట్ట సైదులు, వేముల శ్రీకాంత్, బొడ్డు ఉపేందర్, మాగి వెంకటేష్, గుండ్లపల్లి వర ప్రసాద్,బట్ట వెంకన్న,ఎర్ర మల్లేష్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి అంగన్వాడీల 48 గంటల సమ్మె షురూ



### మిర్యాలగూడ ప్రాజెక్టులో 100 మూత

**మిర్యాలగూడ మార్చి 17 అక్షిత ప్రతినిధి :**



అంగన్వాడీసమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు ఈనెల 17, 18న 48 గంటల సమ్మెలో భాగంగా సోమవారం మొదటి రోజు సమ్మె 50 శాతం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయు) కార్యదర్శి బొందు పార్వతి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, పట్టణ కార్యదర్శి తిరుపతి రామ్మూర్తిలు మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్వాడి సెంటర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి నెల ఒకటిన వేతనాలివ్వాలని, అంగన్వాడీలను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం 18 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సమానంగా వంటి పూట బడి, మే నెల అంతా ఇద్దరికీ సెలవులు ఇవ్వాలని డిమాండ్ %శ్రీ%చేశారు. మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు 2లక్షలు, ఆయాకు ఒక లక్ష, పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని, ఆన్లైన్ యాప్లన్నిటిని రద్దుచేసి ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే ప్రస్తుత జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్వరాజ్యం, రాదాబాయి, ప్రమీల, అరుణ, సైదమ్మ, రషీద బేగం, షాహీన్ పాల్గొన్నారు.